ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -290 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం 2 సెప్టెంబర్ 2025

# అసెంబ్లీకి రండి... తేల్చుకుందాం

## : వైసీపీకి చంద్రబాబు ఓపెన్ ఛాలెంజ్





### రాజంపేట పర్యటనలో సీఎం చంద్రబాబు పెన్షన్ల పంపిణీ

### దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలని వైసీపీకి సవాల్

### బాబాయ్ హత్య, కోడికత్తి డ్రామాలపై చర్చకు తాను సిద్ధమన్న సీఎం

### అప్పులతో సంక్షేమం చేస్తే చిప్పే మిగులుతుందని పాత ప్రభుత్వంపై విమర్శ

### రాయలసీమను రతనాల సీమగా మార్చి చూపిస్తానని హామీ

### గత సర్కారులో అనర్హులకు పింఛన్లు ఇచ్చారని ఆరోపణ

**రాజంపేట సెప్టెంబర్ 1 ఆంధ్ర ప్రగతి** ఎన్నికల ముందు 'సిద్ధం సిద్ధం' అని నినాదాలు చేసిన వారికి నేను సూటిగా సవాల్ విసురుతున్నాను. దమ్ముంటే అసెంబ్లీకి రండి.. ఎవరిది విధ్వంసమో, ఎవరిది అభివృద్ధో తేల్చుకుందాం" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు వైసీపీకి బహిరంగ సవాల్ విసిరారు. రాజంపేట నియోజకవర్గంలోని బోయనపల్లిలో సోమవారం జరిగిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగిస్తూ, గత ఐదేళ్ల పాలనపై చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, వైసీపీ నేతలు సిద్ధమేనా అని ప్రశ్నించారు. ఈ సవాల్ ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.గత ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రతి అంశంపైనా చర్చకు సిద్ధమని చంద్రబాబు స్పష్టం చేశారు. "బాబాయ్ హత్యపై చర్చిద్దాం రండి.

మిగతాది 2లో...

# భారత్, రష్యాలది బలమైన స్నేహం

### పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్నాం

### షాంఘై వేదిక నుంచి ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 1 ఆంధ్ర ప్రగతి** ఎప్పుడు కష్టకాలం ఎదురైనా భారత్,రష్యాలు పరస్పర స్నేహంతో ముందుకు సాగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తమబంధం ఇరుదేశాల ప్రజలకే కాకుండా.. ప్రపంచ శాంతి, స్థిరత్వం, సుసంపన్నతకు చాలా అవసరమన్నారు. ఇరుదేశాల మధ్య తరచూ జరుగుతున్న ఉన్నతస్థాయి భేటీలు తమ మధ్య ఉన్న ప్రత్యేక బంధాన్ని తెలియజేస్తున్నాయన్నారు. భారత్-రష్యా సంబంధాలు కొన్ని సూత్రాల ఆధారంగా బలంగా ఉన్నాయని అభివర్ణించారు. బహుముఖ సహకారంతో తాము ముందుకువెళుతున్నట్లు- పేర్కొన్నారు. తమ బంధం రాజకీయాలకు అతీతంగా చాలా విశ్వాసపూర్వక మైందని ప్రధాని అభివర్ణించారు. భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తింజాయన్‌లోని రిట్జ్ కార్లటోన్ హోటల్‌లో మొదలైంది. మిగతాది 2లో...

# షాంఘై సదస్సు వేళ స్వరం మార్చిన అమెరికా

### భారత్ అమెరికా సంబంధాలు మరింత బలోపేతం

### అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో వెల్లడి



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1 ఆంధ్ర ప్రగతి** షాంఘై సహకార సదస్సు వేళ భౌగోళిక రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఇప్పటివరకు భారత్‌పై నోటికి వచ్చిన విమర్శలు చేసిన ట్రంప్ కార్యవర్గం మెల్లగా స్వరం మార్చింది. మోదీ-పుతిన్ ద్వైపాక్షిక భేటీకి కొన్ని నిమిషాల ముందు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా భారత్-అమెరికా సంబంధాలను కొనియాడారు. వీటిని మరింత బలోపేతం చేయడానికి చర్యలు తీసుకొంటున్నట్లు- ప్రకటించారుమిగతాది 2లో...


# విజినరీ లీడర్ చంద్రబాబు నాయుడు

### పరిపాలనా దక్షత

### ఆయనకున్న ప్రత్యేకత

### చంద్రబాబు 30 ఏళ్ల సిఎం ప్రస్థానంపై

### పవన్ అభినందనలు



**అమరావతి సెప్టెంబర్ 1 ఆంధ్ర ప్రగతి** పాలనాదక్షత, ముందుచూపు చంద్రబాబు ప్రత్యేకతలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఆయనకు విజన్ ఉందని, అందుకు అనుగుణంగా పనిచేస్తారని అన్నారు. భవిష్యత్తును ఊహించి ప్రణాళికాబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన దార్శనికుడు ఏపీ సీఎం చంద్రబాబు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మిగతాది 2లో...

# త్వరలో హైడ్రోజన్ బాంబు పేలుస్తాం...



### మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారు: రాహుల్ గాంధీ

### 'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు సందర్భంగా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 1 ఆంధ్ర ప్రగతి** ఓట్ల చోరీ విషయంలో ఇటీవల అణుబాంబు పేల్చామని, త్వరలో మరింత శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారని వ్యాఖ్యానించారు. 'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు సందర్భంగా పాట్నాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,మిగతాది 2లో...

# అన్నమయ్య... ఇక అంతేనయ్య!: షర్మిల


### గత వైసీపీ ప్రభుత్వం, ప్రస్తుత కూటమి సర్కారుపై షర్మిల ఫైర్

### అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి ఐదేళ్లయినా పట్టించుకోలేదని విమర్శలు

### జగన్ రూ.800 కోట్లతో, చంద్రబాబు రూ.340 కోట్లతో హామీలిచ్చి మోసం చేశారని ఆరోపణ



# నాలుగేళ్ళ స్థానికత తప్పనిసరి



### స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

### 9నుంచి 12 తరగతులు చదివితేనే లోకల్‌గా పరిగణింపు

### సుప్రీం ధర్మాసనం తీర్పు వెలువరింపు

**న్యూఢిల్లీసెప్టెంబర్ 1 ఆంధ్ర ప్రగతి** స్థానికత అంశంపై సుప్రీంకోర్ట్ సంచలన తీర్పునిచ్చింది. తెలంగాణలో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.

మిగతాది 2లో...

# రాష్ట్రవ్యాప్తంగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మలు తగలబెడతామన్న మాధవ్...



**సెప్టెంబర్ 1 ఆంధ్ర ప్రగతి** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాని మోదీ తల్లిని ఉద్దేశించి రాహుల్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ, ఆయన నైతికంగా పూర్తిగా దిగజారారని మండిపడ్డారు. రాహుల్ పిచ్చి పరాకాష్ఠకు చేరిందని, అందుకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కాసపటి క్రితం రాజమండ్రిలో మీడియాతో మాట్లాడిన మాధవ్, రాహుల్ గాంధీని తరిమికొడతామని హెచ్చరించారు.

ప్రధాని తల్లిపై రాహుల్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఆయన దిష్టిబొమ్మలను దహనం చేస్తామని మాధవ్ ప్రకటించారు

# రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

### ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి పరిచయ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి

### 53 ఏండ్లు రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేశా : జస్టిస్ సుదర్శన్‌రెడ్డి



**హైదరాబాద్ సెప్టెంబర్ 1 ఆంధ్ర ప్రగతి** రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి విజయం కోసం పార్లమెంటు సభ్యులు ఆత్మప్రభోదానుసారం ఓట్లు వేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి కోరారు. దేశంలో రాజ్యాంగం, రిజర్వేషన్ల రద్దు కోసం బీజేపీ ప్రయత్నిస్తోందనీ, ఇండియా కూటమి దానికి భిన్నంగా రిజర్వేషన్ల పెంపు, రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్నదని తెలిపారు. ఈ విధానాల ప్రాతిపదికగానే ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరుగుతున్నాయని చెప్పారు.మిగతాది 2లో...

# అసెంబ్లీకి రండి... తేల్చుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల గురించి మాట్లాడుకుందాం. దళిత డ్రైవర్‌ను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఘటనపై సమాధానం చెప్పాలి. కోడికత్తి డ్రామా, గులక రాయి డ్రామాలపై కూడా చర్చకు నేను సిద్ధం. వైసీపీ అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పేందుకు నేను సిద్ధంగా ఉన్నాను, మరి చర్చించడానికి వైసీపీ సిద్ధమా?" అంటూ చంద్రబాబు తీవ్ర స్వరంతో నిలదీశారు. తనపై క్లైమోర్ మైన్లతో దాడి చేసినా చలించలేదని, తాను డ్రామాలు ఆడే వ్యక్తిని కాదని ఆయన అన్నారు.

**పెన్షన్ల పంపిణీలో అక్రమాలపై విమర్శలు**

అంతకుముందు, ముఖ్యమంత్రి నేరుగా బోయనపల్లి గ్రామంలోని యడవల్లి సుమిత్రమ్మ ఇంటికి వెళ్లి ఆమెకు పెన్షన్ అందించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెన్షన్ అనేది పేదలకు ఇచ్చే దానం కాదని, అది ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. "తెలుగు వారికి పెన్షన్లను పరిచయం చేసింది ఎన్టీఆర్. ఆయన రూ. 30తో ప్రారంభిస్తే, మేం ఇప్పుడు రూ. 4000 ఇస్తున్నాం. దివ్యాంగులకు 12 రెట్లు పెంచింది టీడీపీ ప్రభుత్వమే" అని గుర్తుచేశారు. అయితే, గత వైసీపీ ప్రభుత్వం అవయవాలన్నీ సక్రమంగా ఉన్న తమ పార్టీ కార్యకర్తలకు కూడా దివ్యాంగుల పెన్షన్ ఇచ్చిందని, ఇలాంటి అనర్హులను ప్రజలే నిలదీయాలని పిలుపునిచ్చారు. అర్హులైన పేదలకే ప్రభుత్వ సంపద అందాలని ఆయన అభిప్రాయపడ్డారు.

**సంపద సృష్టితోనే సంక్షేమం**

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై మాట్లాడుతూ, "అప్పు చేసి పప్పు కూడు తింటే చివరికి చిప్పే మిగులుతుంది. అప్పులు చేసి బాగుపడ్డ వారు ఎవరూ లేరు" అంటూ గత ప్రభుత్వ ఆర్థిక విధానాలను చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. ఆదాయాన్ని పెంచి, ఆ సంపదను పేదలకు సంక్షేమం రూపంలో అందించడమే తన విధానమని పునరుద్ఘాటించారు. "నేను ఐటీ, హైటెక్ సిటీ అంటే ఎగతాళి చేశారు. కానీ ఇవాళ ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారు ఉన్నతస్థాయిలో ఉన్నారంటే అందుకు ఐటీనే కారణం. డ్వాక్రా సంఘాలు పెట్టి మహిళలను ఆర్థికంగా నిలబెట్టాం. మేం చేసిన మంచిని ప్రజలు గుర్తుంచుకోవాలి" అని ఆయన కోరారు.

**రాయలసీమకు రత్నాల హారం**

రాయలసీమ అభివృద్ధికి తన ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు హామీ ఇచ్చారు. "రాయలసీమను రతనాల సీమగా మార్చడమే నా లక్ష్యం. సీమకు నీళ్లిచ్చిన ఘనత ఎన్టీఆర్‌ది. ఆయన స్ఫూర్తితో రాయలసీమలో కరవును శాశ్వతంగా దూరం చేస్తాం. నిన్ననే కుప్పానికి నీళ్లు తీసుకెళ్లాను, భవిష్యత్తులో రాజంపేట, కోడూరుకు కూడా సాగునీరు అందిస్తాం" అని భరోసా ఇచ్చారు. కరవు జిల్లా అయిన అనంతపురానికి కియా పరిశ్రమను తీసుకొచ్చి ఆ ప్రాంత రూపురేఖలు మార్చామని, అదే తరహాలో రాయలసీమకు పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తామని తెలిపారు. ఆడబిడ్డల జోలికి వస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తన బలం, బలగం ప్రజలేనని, వారి సహకారంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తానని చంద్రబాబు పేర్కొన్నారు.

# నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి)

ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సమర్థించింది. గతంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవాల్సిందేనన్న నిబంధనను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. తెలంగాణలో వరుసగా 9 ,10, 11,12 తరగతులు చదువితేనే లోకల్ అంటూ స్పష్టం చేసింది. అయితే ఈ రూల్స్ లో ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఉంటు-ందనే షరతు పెట్టింది సుప్రీం కోర్ట్. లోకల్ రిజర్వేషన్ అంశంపై తెలంగాణకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. వరుసగా నాలుగేళు అంటే 9వ, 10వ, 11వ, 12వ తరగతులు తెలంగాణలో చదివితేనే స్థానికుడిగా పరిగణించాలని స్పష్టంచేసింది. అయితే, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. స్థానికత అంశంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 33కి అత్యున్నత న్యాయస్థానం పూర్తి స్థాయి మద్దతు తెలిపింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్ల అంశం ఎప్పటి నుంచో వివాదాస్పదంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 33 ప్రకారం ఇంటర్మీడియట్‌కు ముందు వరుసగా నాలుగేళ్లు చదివిన విద్యార్థులనే స్థానికులుగా పరిగణించాలని స్పష్టం చేసింది. కానీ, కొందరు విద్యార్థులు దీన్ని సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రతి రాష్ట్రం తన స్థానిక రిజర్వేషన్ల కోసం తగిన నిబంధనలు రూపొందించుకునే అధికారం ఉందని సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్రం వాదనలు వినిపించింది. అయితే రాష్ట్ర విభజన తర్వాత తమ పిల్లలు మరో రాష్ట్రంలో చదవాల్సి వచ్చిందని అభ్యర్థుల తరపున వాదనలు వినిపించారు పిటిషనర్లు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో లోకల్ కోటా పై జీవో 33 ను అమలు చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు విన్నవించింది. అయితే ప్రభుత్వ ఉద్యోగులు తప్పని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్నారని..దాంతో వాళ్ల పిల్లలకు జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామని ప్రభుత్వం కోర్టుకు చెప్పింది. రాష్ట్రప్రభుత్వం చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకున్న సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు వెల్లడించింది. అయితే గతేడాది హైకోర్ట్ ఇచ్చిన తాత్కాలిక మినహాయింపుతో స్థానిక కోటా కింద ప్రయోజనం పొందిన విద్యార్థులు తమ ప్రయోజనాలను కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇకపై ఎంబీబీఎస్, బీడీఎస్ యూజీ కోర్సులలో జీవో 33 ప్రకారమే స్థానిక కోటా రిజర్వేషన్లు అమలుకానున్నాయి. అయితే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రమే జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామనడంపై ప్రైవేటు- ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము కూడా తప్పని పరిస్థితుల్లోనే రాష్ట్రాన్ని వదిలి ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని తమ పిల్లల భవిష్యత్ గురించి ప్రభుత్వము కోర్టులు ఆలోచించాలని వేడుకుంటున్నారు.

# రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పరిచయ కార్యక్రమం సోమవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో జరిగింది. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, జూపల్లి కృష్ణారావు, పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమెల్సీలు సహా సీపీఐ జాతీయ నాయకులు నారాయణ, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు.పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ సభకు అధ్యక్షత వహించారు. జాతీయ రాజకీయాల్లో తెలుగు నేల నుంచి నీలం సంజీవరెడ్డి, పి.వి నరసింహారావు, జైపాల్‌రెడ్డి, వెంకయ్య నాయుడు వివిధ దశలు, సందర్భాల్లో క్రియాశీల పాత్ర పోషించారని సీఎం చెప్పారు. ప్రస్తుతం జాతీయ రాజకీయాల్లో తెలుగువారి ఉనికి ప్రశ్నార్థకమైందన్నారు. దేశంలో అత్యధిక జనాభా మాట్లాడే రెండో భాషగా తెలుగు ఉందనీ, జాతీయ రాజకీయాల్లో కూడా తెలుగువారికి అంతటి గుర్తింపు ఉండాలని ఆకాంక్షించారు. తెలుగు వ్యక్తిని ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బలపరిచి, జాతీయ స్థాయిలో తెలుగుజాతి గౌరవం పెరిగేలా చూడాలని తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీల అధ్యక్షులు చంద్రబాబునాయుడు, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, కే చంద్రశేఖర్‌రావు, పవన్‌కళ్యాణ్‌లను కోరారు. తెలుగు రాష్ట్రాల నుంచి 42 మంది లోక్‌సభ సభ్యులు, 18 మంది రాజ్యసభ సభ్యులు ఆత్మప్రభోదానుసారం ఓటు వేయాలని కోరారు. ఉప రాష్ట్రపతిగా ధన్‌కడ్ రాజీనామా తర్వాత దేశ పరిస్థితులను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. 18 ఏండ్లకు వయోజన ఓటు హక్కుతో రాజీవ్‌గాంధీ ప్రజాస్వామ్యంలో అందరినీ భాగస్వామ్యం చేశారనీ, కానీ ఇప్పుడు ఓట్ల చోరీతో నెగ్గాలని బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి 53 ఏండ్లుగా రాజ్యాంగానికి లోబడి వివిధ హోదాల్లో పనిచేశారని వివరించారు. ప్రజస్వామ్య, రాజ్యాంగ హక్కులకు భంగం వాటిల్లుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో అంబేద్కర్ విధానాలపై సంపూర్ణ విశ్వాసం కలిగిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి పెద్దల సభను నడిపిస్తే అది తెలుగువారికి గొప్ప గౌరవంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యవస్థలు మసకబారుతున్న సమయంలో తన వంతు కర్తవ్యంగా గళమెత్తుతున్నానని తెలిపారు. 53 ఏండ్లుగా నిబద్ధతతో రాజ్యాంగ స్ఫూర్తితో పని చేశాననీ, తాను ఏ రాజకీయ పార్టీ సభ్యత్వం తీసుకోలేదని స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా ఉపరాష్ట్రపతి పదవికి పోటీపడుతున్నాననీ, తనకు ఓటు వేయాలని వ్యక్తిగతంగా పార్లమెంటు సభ్యులందర్నీ కోరతానని అన్నారు. ఎన్నికల ప్రక్రియ, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతున్న క్లిష్ట పరిస్థితుల్లో రాజ్యాంగ రక్షణ అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులను ఉద్దేశించి జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాసిన లేఖను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్కమార్క, ఎంపీ మల్లురవి, పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్‌లు విడుదల చేశారు.

# కెసిఆర్ వెనక గోతులు తవ్వేది ఆ ఇద్దరే

**హైదరాబాద్,:సెప్టెంబర్ 1 ఆంధ్ర ప్రగతి**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్లే ఆయనకు చెడ్డపేరు వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు.కెసిఆర్‌ను బద్నాం చేసే పనిలో హరీష్ రావు, సంతోష్‌ల పాత్ర ఉందని, వారి వెనక సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలం ఉందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందులో ఐదేళ్లపాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు పాత్ర లేదా అని సూటిగా ప్రశ్నించారు. మాజీ ఎంపీ సంతోష్, హరీశ్‌రావు వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు వచ్చిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. కాళేశ్వరంలో చిన్నభాగం కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయినట్లు- రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ జనం కోసం పని చేస్తే.. వాళ్లు ఆస్తుల పెంపుకోసం పని చేశారు. హరీశ్‌రావు, సంతోష్ నాపై ఎన్నో సార్లు కుట్రలు చేశారు. అయినా నేను నోరు మెదపలేదు. ఈ రోజు కేసీఆర్ బిడ్డగా నేను ఎంతో బాధపడుతున్నా. హరీశ్‌రావు, సంతోష్ వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారు. వారి మధ్య లోపాయకారి ఒప్పందం కుదిరింది. హరీశ్‌రావు, సంతోష్‌ను రేవంత్ రెడ్డి ఏమీ అనరు. నా తండ్రిపైనే బాణం వేస్తారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి? ఇది నా తండ్రి పరువుకు సంబంధించింది. నా లేఖ బయటకు వచ్చినా నేను ఎవరి పేర్లు బయటపెట్టలేదు. రేవంత్‌రెడ్డి




ప్రీ-ప్లాన్డ్‌గా సీబీఐ దర్యాప్తుకు ఆదేశించారని అన్నారు. కేసీఆర్ హిమాలయ పర్వతం లాంటి వారు. ఆయనకు అవినీతి మరక అంటితే బాధగా ఉంది. నాకు పెళ్లి చేసేందుకు కూడా మా నాన్న ఆర్థిక ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి నా తండ్రిపై సీబీఐ దర్యాప్తుకు ఆదేశిస్తే నాకు బాధగా ఉండదా? కేసీఆర్‌ని నిన్న అన్ని మాటలు అంటుంటే, ఒక్కరు కూడా నోరు విప్పకపోవడం ఏంటి? రేవంత్.. మీకు దమ్ముంటే.. లోపాయకారీ ఒప్పందం లేకపోతే నేను పేర్లు కూడా చెప్పా.. చర్యలు తీసుకోండని సవాల్ చేశారు. ఆ ఇద్దరు, ముగ్గురు నేతలే కేసీఆర్‌పై కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో హరీశ్‌రావు, సంతోష్‌ది కీలకపాత్ర అని వెల్లడించారు. వీరిద్దరి వెనక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని.. వారిని కాపాడుతున్నారని ఆరోపించారు. నేనిప్పుడు మాట్లాడితే నా వెనుక ఎవరో ఉన్నారంటారని.. కానీ, అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు బాధ్యుణ్ణి చేస్తూ రేవంత్ ప్రభుత్వం మా నాన్నపై సీబీఐ విచారణ వేసింది. నా కడుపు మండిపోతోంది. మా నాన్నకు డబ్బు, తిండిపై ఏనాడూ యావ లేదు. మా నాన్న పరువు పోతే మాకు బాధ.. వాళ్లకు ఏం లేదు. కాళేశ్వరం అవినీతిలో హరీష్‌రావుది మేజర్ పాత్ర. అందుకే హరీష్‌రావును ఇరిగేషన్ మంత్రిగా తొలగించారు. హరీష్‌రావు, సంతోష్‌రావు వల్లే కేసీఆర్‌కు ఈ పరిస్థితి దాపురించింది. కేసీఆర్‌ను అడ్డుపెట్టుకుని హరీష్, సంతోష్ భారీగా ఆస్తులు కూడబెట్టారు. హరీష్‌రావు, సంతోష్‌రావుకు డబ్బు మాత్రమే కావాలి. అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత కంటతడి పెట్టుకున్నారు. బీసీల రిజర్వేషన్లపైనా బిల్ పెడతారు. కానీ, ఎందుకు సుప్రీం కోర్టు దాకా వెళ్లి పోరాడటం లేదు. బిహార్ కోసం తెలంగాణ బీసీ బిడ్డలను రేవంత్ బలి చేస్తున్నారు. తెలంగాణ జాగృతి నుంచి బిహార్ వెళ్లి మీ బండారం బయటపెడతాం. సీబీఐ కాదు, ఇంకే విచారణ వేసినా కేసీఆర్ కడిగిన ముత్యంలా వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## భారత్, రష్యాలది బలమైన స్నేహం

(మొదటి పేజీ తరువాయి)

ఇక రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగియాలని మానవాళి కోరుకుంటోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇరుపక్షాలు ఈ దిశగా అడుగులు వేస్తాయని ఆశిస్తున్నట్లు- చెప్పారు. ఇటీవల జరిగిన శాంతి ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. డిసెంబర్‌లో జరగనున్న భారత్-రష్యా సదస్సుకు పుతిన్ రాక కోసం 140 కోట్ల మంది భారతీయులు ఎదురు చూస్తున్నారని ఈ సందర్భంగా ప్రధాని మోదీ చెప్పారు. ఇక ఈ భేటీలో పుతిన్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీని ఆప్తమిత్రుడిగా అభివర్ణించారు. భారత పీఎంతో భేటీ- కావడంపై ఆయన సంతోషం వ్యక్తంచేశారు. షాంఘై సహకార సదస్సు గ్లోబెల్ సౌత్, ఈస్ట్ దేశాలకు ఓ బలమైన వేదిక అని అభివర్ణించారు. రానున్న కాలంలో జరగనున్న భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తమ బహుముఖ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

## త్వరలో హైడ్రోజన్ బాంబు పేలుస్తాం...

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యాంగాన్ని దెబ్బతీస్తామంటే బీజేపీని అనుమతించేది లేదని అన్నారు. అందుకే ఈ యాత్రను నిర్వహించామని, ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చిందని అన్నారు.

మహారాష్ట్ర, కర్ణాటకలలో ఓట్ల చోరీ జరిగిందని ఆధారాలతో సహా నిరూపించామని వెల్లడించారు. ఓట్ల చోరీ అంటే హక్కుల చోరీ, ప్రజాస్వామ్య చోరీ, ఉపాధి చోరీ అని వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంలో త్వరలో హైడ్రోజన్ బాంబును పేల్చుతామని ఆయన అన్నారు.

# షాంఘై సదస్సు వేళ స్వరం మార్చిన అమెరికా

.(మొదటి పేజీ తరువాయి)

భారత్-అమెరికా సంబంధాలు సరికొత్త శిఖరాలను అందుకొంటున్నాయి. 21వ శతాబ్ధంలోనే ఓ అర్థవంత మైన సమగ్ర బంధం. ఈ నెలలో మా మిత్రత్వాన్ని ముందుకు తీసుకెళ్లే అంశాలపై దృష్టిపెడుతున్నాం. వీటిల్లో సృజనాత్మకత, వ్యాపారం నుంచి రక్షణ, ద్వైపాక్షిక అంశాలు ఉండనున్నాయి. ఇరుదేశాల ప్రజల మధ్య నెలకొన్న స్నేహమే మా సహకారానికి పునాదులుగా నిలిచి మమ్మల్ని ముందుకు నడిపిస్తుంది. అంతేకాదు మా ఆర్థికబంధంలోని అద్భుతమైన అవకాశాలను మేము గుర్తించామని మార్కో రూబియో పేర్కొన్నారు. యురేషియాలోని కీలక శక్తులైన భారత్, చైనా, రష్యా ఒకే వేదికపై నిలిచిన వేళ మార్కో రూబియో వ్యాఖ్యలు వెలువడటం గమనార్హం. ఈ వ్యాఖ్యలకు కొన్ని గంటల ముందే ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో నోటికి వచ్చినట్లు- భారత్‌పై మాట్లాడారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని న్యూదిల్లీనే చేస్తోందన్నారు. మరోవైపు ఇప్పటికే ట్రంప్ విధించిన సుంకాలు చాలావరకు చట్ట విరుద్ధమని అమెరికా ఫెడరల్ అప్పీల్స్ కోర్టు తీర్పు ఇచ్చింది. అధ్యక్షుడు ట్రంప్ తన ఆర్థిక అధికారాలను అతిక్రమించి అధికంగా టారిఫ్‌లను పెంచినట్లు- పేర్కొంది. 7-4 తేడాతో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తులు ఈ తీర్పు వెలువరించారు. ఈ క్రమంలో రూబియో ప్రకటన నష్ట
నివారణ చర్యల్లో భాగంగా చేశారా అన్న కోణంలో విశ్లేషకులు భావిస్తున్నారు.

## విజినరీ లీడర్ చంద్రబాబు నాయుడు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణం చేసి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చంద్రబాబుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. పాలనాదక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని పరుగులు పెట్టించాయని ప్రశంసించారు. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబు ముద్ర చిరస్మరణీయ మన్నారు. పాలనలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా వాటిని సవాళ్లుగా స్వీకరించి ముందడుగు వేశారన్నారు.

హైదరాబాద్‌ను ఐటీ రంగానికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన ఘనత చంద్రబాబుదే. ఆయన ఐటీ-కి పెద్దపీట వేయడంతోనే తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామాల నుంచి ఐటీ- ఉద్యోగులు వచ్చారు. రైతు బజార్ల ఏర్పాటు-, డ్వాక్రా సంఘాల స్థాపన, పేదలకు వెలుగు ప్రాజెక్ట్, మీసేవా కేంద్రాలు ఏర్పాటు-వంటి నూతన ఆవిష్కరణలు ఆయన ముందుచూపును తెలియచేస్తాయి. రాష్ట్ర విభజన అనంతరం క్లిష్ట సమయంలో ఆంధప్రదేశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టి.. రాజధాని లేని రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా సాగారు. 2024లోనూ మరింత క్లిష్ట పరిస్థితుల్లో పాలన పగ్గాలు తీసుకున్నారు. కఠిన సవాళ్లు ముందున్నా దృఢ చిత్తంతో పాలన వ్యవస్థను ముందుకు తీసుకువెళ్తున్నారు. రాష్ట్రానికి సీఎంగా కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి పనులు, వివిధ ప్రాజెక్టులకు నిధులు సాధించడం చంద్రబాబు నాయకత్వ లక్షణాలు తెలియచేస్తాయి. పాలన వ్యవహారాల్లో సాంకేతికతను వినియోగిస్తూ, ప్రజలకు సత్వర సేవలు అందేలా చేస్తున్నారు. దార్శనికత కలిగిన చంద్రబాబు నిర్దేశకత్వంలో మేం ఏపీ అభివృద్ధికి నిబద్ధతతో పని చేస్తున్నామని పవన్ తెలిపారు.

---------

# అన్నమయ్య... ఇక అంతేనయ్య!: షర్మిల

అమరావతి **సెప్టెంబర్ 1 ఆంధ్ర ప్రగతి**

అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం విషయంలో గత వైసీపీ ప్రభుత్వం, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రెండూ ఘోరంగా విఫలమయ్యాయని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రాజెక్టు కొట్టుకుపోయి ఐదేళ్లు గడిచినా, 39 మందిని బలిగొన్న ఆ ఘోర విపత్తు బాధితుల జీవితాలు ఇంకా కన్నీళ్లలోనే మగ్గుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రెండు ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా అన్నమయ్య ప్రాజెక్టు 'అనాథ ప్రాజెక్టు'గా మారిపోయిందని ఆమె అన్నారు."అన్నమయ్య..ఇక అంతేనయ్య. ప్రాజెక్ట్ కొట్టుకు పోయి 5 ఏళ్లు దాటినా పునర్ నిర్మాణానికి దిక్కులేదు. 39 మందిని బలిగొన్న ఘోర విపత్తులో జరిగిన నష్టాన్ని పూడ్చే మనసు ప్రభుత్వాలకు లేదు. 5 ఊళ్లు కొట్టుకుపోతే పునరావాసానికి రూపాయి ఇచ్చింది లేదు. సర్వం కోల్పోయిన నిరాశ్రయులను నేటికి ఆదుకున్నది లేదు. గత ముఖ్యమంత్రి జగన్ గారు రూ.800 కోట్లతో మరమ్మతులు అంటూ హడావిడి చేయడం తప్ప ప్రాజెక్ట్ ను కట్టింది లేదు. పునరుద్ధరణ పేరుతో 3 ఏళ్లు గడిపారే తప్ప... తట్టెడు మట్టి వేయలేదు. బాధిత కుటుంబాలకు ఇళ్లు అందలేదు. చనిపోయిన కుటుంబాలకు ఉద్యోగాలు దక్కలేదు. ఇసుక మాఫియాతో ప్రాజెక్టుకు గండి పడితే అసెంబ్లీ వేదికగా హై లెవెల్ కమిటీలనీ, దర్యాప్తు కొనసాగిస్తామని కాలయాపన తప్ప జగన్ గారు ఉద్ధరించింది శూన్యం. అధికారంలో వచ్చిన ఏడాదిలో ప్రాజెక్ట్ కడతామని చెప్పి చంద్రబాబు గారు చేస్తుంది కూడా మోసమే. రాజంపేటకు రెండుసార్లు వచ్చిపోయారు కానీ, ప్రాజెక్ట్ పనులకు మోక్షం లేదు. రూ.340 కోట్లతో మరమ్మతులు అని చెప్పి రూపాయి కూడా ఇవ్వలేదు. డ్యామ్ నిర్మాణం కోసం సర్వేల పేరుతో బాబు గారు సైతం కాలయాపన చేస్తున్నారు. రాజంపేట వేదికగా మళ్లీ మాయమాటలు చెప్పారు తప్పిస్తే ప్రాజెక్ట్ నిర్మాణంపై దిశా - నిర్దేశం లేకపోవడం శోచనీయం.

కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమిప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అన్నమయ్య కన్నీటి వ్యధకు శాశ్వత పరిష్కారం చూపాలి. గత 5 ఏళ్లుగా నీటి నిల్వ లేక 30 వేల ఎకరాలకు సాగునీరు పారడం లేదు. లక్షమందికి త్రాగునీరు అందడం లేదు. వెంటనే పూర్తి స్థాయి నిధులు కేటాయించి అన్నమయ్య ప్రాజెక్ట్ ను పూర్తి చేయాలని, డ్యామ్ ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాలకు హామీల మేరకు పూర్తి స్థాయి జరగాలని డిమాండ్ చేస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మలు తగలబెడతామన్న మాధవ్...

. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయం తీసుకుందని, ఆందోళనలకు పిలుపునిచ్చిందని తెలిపారు. ఎన్నికల కమిషన్ విసిరిన సవాల్‌కు రాహుల్ గాంధీ తోకముడిచారని ఆయన ఎద్దేవా చేశారు.ఈ సందర్భంగా మాధవ్ గోదావరి పుష్కరాల నిర్వహణపై కీలక ప్రకటన చేశారు. రాబోయే గోదావరి పుష్కరాలను కుంభమేళా స్థాయిలో అత్యంత వైభవంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపడతాయని తెలిపారు. ఇప్పటికే దీనిపై కేంద్రమంత్రి షెకావత్ అధ్యయనం చేశారని గుర్తుచేశారు. పుష్కరాల పేరుతో రాజమండ్రిలో శాశ్వత కట్టడాలకు ప్రాధాన్యత ఇస్తామని, ఇందులో భాగంగా చారిత్రక హేవ్ లాక్ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.అంతకుముందు, రాజమండ్రిలోని ఏకేసీ కాలేజ్, ఎన్టీఆర్ పార్క్ వద్ద మాధవ్ 'చాయ్ పే చర్చ' కార్యక్రమం నిర్వహించారు.

# నంద్యాల మెప్మ కుర్చీలో కూర్చోవాలంటే

# చేయి తడపాల్సిందేనా..?

...ప్రభుత్వ ఉత్తర్వులు లెక్క చేయరా.?

...రిలీవ్ చేయకపోవడానికి కారణం ఏంటి.?

...ఒక అధికారికి రెండు సార్లు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినా .

...ప్రభుత్వ ఆదేశాలు ఎందుకు పాటించడం లేదబ్బా.?

...అధికారికి ఇలా జరిగితే..? సామాన్యునికి న్యాయం జరుగుతుందా...?



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 01:** నంద్యాల మున్సిపాలిటినా మజాకానా...ప్రభుత్వ ఆదేశాలు సైతం బేఖారత్ చేస్తాం...మా కార్యాలయంలో పనిచేసినా సరే హస్తవాసి బలంగా ఇస్తేనే ఏమైనా చేస్తాం అనే ధోరణిలో అధికారులు చేస్తున్న ప్రవర్తన విస్మయం కల్గిస్తుంది. నీతి,నిజాయితీగా పనిచేస్తున్న అధికారికి ప్రభుత్వం ప్రమోషన్ ఇచ్చినా ఉన్నతాధికారులు రిలీవ్ ఇవ్వకపోవడానికి ఎందుకు సంశయిస్తున్నారో అర్థం కానీ పరిస్థితి.ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం పదోన్నతి ఆదేశాలు ఇచ్చిన వెంటనే సంబంధించిన శాఖ ఉన్నతాధికారులు వెంటనే రిలీవ్ ఆదేశాలు ఇస్తారు.నంద్యాల మున్సిపాలిటీలో ఒక అధికారికి రెండు సార్లు ప్రభుత్వం పదోన్నతి అవకాశం కల్పించినా రిలీవ్ కాక ఎవరికి చెప్పుకోలేక ,లోగుట్టు అడిగింది ఇవ్వలేక దేవుడిపై భారం వేస్తూ ప్రస్తుతం ఉన్న పదవికి న్యాయం చేస్తూ నా కర్మ ఇంటెల్ అని సరిపెట్టుకోవడం విశేషం.వివరాల్లోకి వెళితే నంద్యాల మున్సిపాలిటీలో ప్రస్తుతం అసిస్టెంట్ కమిషనర్ గా వెంకటదాస్ విధులు నిర్వహిస్తున్నారు.గతంలో ఆయన హెూదాకు తగ్గట్టు ఆత్మకూరు,మాచర్ల, గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించారు.ఆయా ప్రాంతాల్లో ప్రజలకు మంచి సేవలు చేసి మచ్చలేని అధికారిగా పేరు తెచ్చుకున్నారు.గతంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ గా విధులు నంద్యాల లో నిర్వహించే సమయంలో మెప్మా పిడి గా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది.అప్పటి అధికారి సైతం రిలీవ్ ఇవ్వకుండా చేయడంతో అసిస్టెంట్ కమిషనర్ గానే బాధ్యతలు నిర్వహించేవారు.ఎన్నికల సమయంలో మాచర్ల మున్సిపల్ కమిషనర్ గా పనిచేశారు.ఎన్నికలు అయిపోయిన తర్వాత తిరిగి నంద్యాల మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ గా విధులు నిర్వహించారు.గత నెలలో ప్రభుత్వం రెండవసారి ఆయనకు మెప్మా పిడి గా పదోన్నతి కల్పించింది.ప్రభుత్వం పదోన్నతి కల్పించినా నంద్యాల మున్సిపల్ అధికారులు రిలీవ్ చేయకపోవడంతో పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వ ఆదేశాలు సైతం పట్టించుకోకపోవడం విశేషం.రిలీవ్ ఇవ్వకపోవడానికి కారణం బరువే అని కార్యాలయంలో సిబ్బంది గుస,గుస లాడుకోవడం విశేషం.గతంలో పనిచేసిన వెంకట కృష్ణ తర్వాత ఏ అధికారి వచ్చిన సిబ్బందిపై విరుచుకుపడటం మామూలే అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న ఆ అయిదు మందికి మాత్రం ఎవరు వచ్చినా లక్షలు సంపాదించుకోవడం వారికి వారే సాటి.మున్సిపల్ రెవెన్యూ,వాటర్ వర్క్స్ అధికారులు,పిట్టర్ల దోపిడి పై ఎన్ని కథనాలు రాసినా చర్యలు లేకపోవడంతో అధికారులు,సిబ్బంది ఆడిందే ఆట,పాడిందే పాట.రెవెన్యూ విభాగంలో అధికారులు దొరకరు,పన్నులు వసూళ్లు చేయరు,మార్కెట్ ఫీజుల వసూళ్లలో చేతి వాటం ప్రదర్శిస్తున్న అడిగే నాథుడే కరువయ్యారు.నంద్యాల మున్సిపాలిటీ బాగుపడదు, నంద్యాల అభివృద్ధి జరగదు.మున్సిపాలిటీలో ఏమి జరుగుతుందో గోప్యం,గోప్యం...కార్గిల్ యుద్ధవీరుడు మున్సిపల్ రెవెన్యూ కార్యాలయం గుండెపోటుతో మృతిచెందిన కారకులైన వారిపై ఇంత వరకు చర్యలు శూన్యం.మున్సిపల్ రెవెన్యూ అధికారుల దనదాహానికి ఇంకెంతమంది మృతి చెందాలో ఏమో.ఎన్ని వార్తలు రాసినా మాకేం కాదు ,మాకు కావాల్సింది,డబ్బు,డబ్బు అనే ధోరణిలో ఉన్నారు.మున్సిపల్ రెవెన్యూ లో ఉదయం పూట ఒక్క అధికారి కూడా ఉండరు.కలెక్షన్ అంటారు ఎంత వసూళ్లు చేశారో చెప్పరు అంతా గోప్యం.

## ప్రధాని మోదీ తల్లిని అవమానించిన రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 01:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు, నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా కేంద్రంలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తల్లి పై కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జిల్లా కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను నంద్యాల బిజెపి శ్రేణులు దగ్ధం చేయడం జరిగింది. అనంతరం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో రాహుల్ గాంధీ పై ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, నిమ్మకాయల సుధాకర్, ఉపేంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షులు, లక్ష్మీ రెడ్డి , రమేష్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చింతా నాగేశ్వరరావు, ఎస్సీ మోర్చా నాయకులు బాలు, జిల్లా కార్యదర్శి జయలక్ష్మి, మహానంది మండల అధ్యక్షుడు కిరణ్, బిజెపి నాయకులు రమణ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలకు 2600 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయింపు.

ఈ నెల 3న జిల్లాకు చేరే అవకాశం.

యూరియా గురించి రైతులు ఎవ్వరు ఆందోళన చెందరాదు.

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబరు 01:** నేడు ఒరిస్సా పోర్టు నుంచి 2600 మెట్రిక్ టన్నుల యూరియా నంద్యాల జిల్లాకు బయలుదేరిందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 3న బుధవారం సాయంత్రానికి యూరియా జిల్లాకు చేరే అవకాశం ఉందన్నారు. జిల్లాలో యూరియా గురించి రైతులు ఎవ్వరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. యూరియా వినియోగాన్ని కూడా అవసరం మేరకే రైతులు వినియోగించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు,క్లస్టర్ ఇంచార్జ్ గోవింద్ నాయుడు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 01:** నంద్యాల పట్టణంలోని 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు ఎన్టీఆర్ సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో 38వ వార్డు టీడీపీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు, క్లస్టర్ ఇంచార్జ్ గోవింద్ నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడతూ గతంలో ఏ ప్రభుత్వం చెయ్యలేని విధంగా పెన్షన్ పంపిణీ చేయడం ఒక తెలుగుదేశం పార్టీకే సాధ్యం అని ఆయన అన్నారు. మొట్ట మొదటిగా వృద్దులకు 200 రూపాయల నుంచి 2000 రూపాయల వరకు పెంచింది ఒక తెలుగుదేశం ప్రభుత్వం అని అదే విందగా 2000 రూపాయల నుంచి 4000 వరకు పెంచింది ఒక తెలుగుదేశం ప్రభుత్వం అని వికలాంగులకు 3000 రూపాయల నుంచి 6000 వరకు పెంచడం ఒక తెలుగుదేశం పార్టీలోనే చేశారు అని ఆయన అన్నారు.రాష్ట్రం అంతకూడా ఎంతో గర్వించదగ్గ విషయంగా ఈరోజు పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు.అంతే కాక మన నంద్యాల ఎమ్మెల్యే న్యాయ,మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎండి.ఫరూక్, కుమారులు.ఫిరోజ్,.ఫయాజ్ ల ఆధ్వర్యంలో నంద్యాల ఎంతో అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోంది అని ఆయన అన్నారు.

## కులం పేరుతో దూషించిన మునీర్ అహమ్మద్ ను తక్షణమే అరెస్టు చేయాలి.

### ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు విజయలక్ష్మి.

**ఆంధ్ర ప్రగతి కర్నూలు సెప్టెంబర్ 01:** మునీరు అహమ్మద్ ను తక్షణమే అరెస్టు చేయాలని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ డిమాండ్ చేశారు. మునీరు అహమ్మద్ ను తక్షణమే అరెస్టు చేయాలని బాధిత దళిత మహిళతో కలసి స్థానిక కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి నంది విజయలక్ష్మి మాట్లాడుతూ టు లెట్ బోర్డు చూసి ఇల్లు బాడుగకు కావాలని మున్నీరు అహమ్మద్ ఇంటికి వెళ్ళిన దళిత మహిళను ఇంట్లోకి పిలిచి ఇల్లు చూపించి ఆ తర్వాత కులం అడిగాడు. మాదిగ అని దళిత మహిళ చెబితే మాల మాదిగోల్లకు ఇల్లు ఇవ్వమని ఇంటి యజమాని తెలుపగా బయట బోర్డు మీద మాదిగోల్లకు ఇవ్వము అని వ్రాసి పెట్టకూడదా అని దళిత మహిళ అంటే మాల మాదిగ లు మకురు తో కొవ్వెక్కి ఇట్లా చిల్లరగా మాట్లాడతారు అని మునీరు అహమ్మద్, అతని కూతురు దళిత మహిళను నీచంగా మాట్లాడి కులం పేరుతో దూషించడం జరిగిందని ఆమె తెలిపారు. దళిత మహిళను కులం పేరుతో దూషించి వివక్షత చూపిన ఇంటి యజమాని మునీరు అహమ్మద్ తీరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది ఇంటి




యజమానులు టూ లెట్ అని బోర్డు పెడుతూ శాకాహారులకు మాత్రమే అని బోర్డు కింద వ్రాసి ప్రత్యేకంగా మరీ పెడుతున్నారని ఆమె తెలిపారు. అలాగే బ్రాహ్మణులకు మాత్రమే, రెడ్లకు మాత్రమే, కమ్మలకు మాత్రమే ఇల్లు బాడుగకు ఇవ్వబడును అని బోర్డు పెట్టుకుంటే బాగుంటుందని ఆమె ఎద్దేవా చేశారు. ఎందుకంటే మాల మాదిగ సామాజిక వర్గాల వారు ఆ బోర్డు చూసి ఆ ఇంటి ఛాయలకు కూడా వెళ్లరని ఆమె అన్నారు. మున్నీరు అహమ్మద్ ఒక గౌరవ ప్రదమైన వృత్తిలో ఉంటూ కులమతాలకు అతీతంగా ఉండాల్సిన వ్యక్తి కుల వివక్షత చూపుతూ ఇంటి కోసం వెళ్ళిన దళిత మహిళను అవమానించడం సరైనది కాదని ఆమె అన్నారు. కర్నూలు టౌన్ డిఎస్పీ గారు నిందితులకు కొమ్ము కాస్తూ బాధిత మహిళలకు న్యాయం చేయడంలో నిర్లక్ష్యం చూపించడం బాధాకరమని ఆమె తెలిపారు. అంతేకాకుండా బాధిత దళిత మహిళ తండ్రి కూతుర్ల మీద ఫిర్యాదు చేయగా, తండ్రిపై మాత్రమే కేసు నమోదు చేసి కూతురిని కేసు నుండి తప్పించడములో కర్నూలు డి.ఎస్.పి ఆంతర్యం ఏమిటి ? అని నంది విజయలక్ష్మి అన్నారు. కర్నూలు డి.ఎస్.పి బాధితుల పక్షాన కాకుండా నిందితుల పక్షాన మాట్లాడటం చూస్తే కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని స్పష్టంగా తెలుస్తుందని ఆమె తెలిపారు. కుల వివక్షత చూపుతూ కులం పేరుతో దూషించి అవమానించిన మునీరుఅహమ్మద్ మరియు అతని కూతురు పై ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత దళిత మహిళతో పాటు భారతమ్మ,పాలెం రాధ, కటికే భాను, ఈరమ్మ, ఎలిశమ్మ,అకుతోట పద్మ, హుసేన్ బి, తాటికొండ సుంకమ్మ, షేకున్ బీ, రేవతి, కొమ్ముపెద్దక్క, వెంకటలక్ష్మి , రంగమ్మ, దస్తగిరమ్మ,లక్ష్మీశ్వరి, మరియమ్మ, ఖాసింబీ సుశీల, లక్ష్మీదేవి, కన్యాకుమారి, కృష్ణవేణి, వరాలు, సుజాత, షేక్ పర్వీన్,ఖజాబీ తదితర మహిళలు పాల్గొన్నారు.

## నంద్యాల రైల్వే స్టేషన్, పరిసర ప్రాంతాల రైల్వే సమస్యలు పరిష్కరించండి.

### దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజనల్ అధికారిణి సుధేష్ట సేన్ కు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ లెటర్ అందజేత.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా సెప్టెంబర్ 01:** నంద్యాల రైల్వే స్టేషన్, పరిసర ప్రాంతాలకు సంబంధించిన సమస్యలను అవసరమైన చర్య కోసం సోమవారం నంద్యాల రైల్వే స్టేషన్ లో జోనల్ రైల్వే యూజర్ కన్సల్టేటేవ్ కమిటీ మెంబర్ ఎ. వెంకటరంగయ్య గుంటూరు రైల్వే డి ఆర్ ఎం సుధేష్టసేన్ కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ లెటర్ అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరంగయ్య మాట్లాడుతూ నంద్యాల వద్ద ప్లాట్‌ఫారమ్‌లు 4 %ు% 5 నిర్మాణం చేపట్టాలని, గతంలో మంజూరు చేయబడిన ప్లాట్‌ఫారమ్‌లు 4 %ు% 5, ప్రణాళిక నుండి తొలగించబడినట్లు తెలుస్తోందని, ప్రస్తుతం, నంద్యాల-కర్నూలు, నంద్యాల-రేణిగుంట రైళు రెండూ ఒకే ప్లాట్‌ఫారమ్‌పై నడపబడుతున్నాయని, రెండు రైళ్లు ఒకే విధమైన ఆకృతులను కలిగి ఉండటం వలన ప్రయాణీకులకు తీవ్ర అసౌకర్యం, గందరగోళం ఏర్పడుతోందని, రైలు కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి, ప్రయాణీకుల సజావుగా ప్రయాణించడానికి వీలుగా, నంద్యాల వద్ద జరుగుతున్న డబ్లింగ్ పనులలో భాగంగా ప్లాట్‌ఫారమ్‌లు 4 %ు% 5 నిర్మాణాన్ని చేర్చాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అభ్యర్థించారన్నారు.నంద్యాల నూనెపల్లి వద్ద రోడ్డు కింద వంతెన నిర్మాణం చేయాలని, ముందుగా మంజూరు చేసినప్పటికీ, నూనెపల్లి వద్ద రోడ్ అండర్ బ్రిడ్జి నిర్మాణంలో ఎటువంటి పురోగతి లేదని, ఇది ప్రజల దీర్ఘకాల డిమాండ్‌గా కొనసాగుతోందన్నారు. ఈ ప్రాజెక్టును వీలైనంత త్వరగా వేగవంతం చేయాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరుకుంటున్నారని ఆయన తెలిపారు.నంద్యాల రైల్వే స్టేషన్‌లో ఎస్కలేటర్ల ఏర్పాటు చేయాలని, పెరుగుతున్న ప్రయాణీకుల రద్దీ, వృద్ధుల అవసరాల దృష్ట్యా, ప్రయాణీకుల సౌకర్యవంతమైన కదలికకు నంద్యాల స్టేషన్‌లో ఎస్కలేటర్ల ఏర్పాటు చాలా అవసరం అన్నారు.స్థిరమైన లైన్లు, కోచింగ్ స్టేషన్‌గా మార్పిడి చేయాలని, నంద్యాలలో రైళ్ల పార్కింగ్ కోసం స్థిరమైన లైన్లు నిర్మించాలని, స్టేషన్‌ను కోచింగ్ స్టేషన్‌గా అప్‌గ్రేడ్ చేయాలని, ప్రస్తుతం ఉన్న వస్తువుల సంబంధిత కార్యకలాపాలను నందిపల్లికి మార్చవచ్చు, తద్వారా నంద్యాల స్టేషన్‌లో రద్దీ తగ్గుతుందని, ప్రయాణీకులకు అనుకూలంగా ఉంటుందని వెంకటరంగయ్య అన్నారు.



స్థానభ్రంశం చెందిన విక్రేతల కోసం వాణిజ్య సముదాయం నిర్మించాలని, స్టేషన్‌లోని దుకాణాల తొలగింపు ఫలితంగా చాలా మంది చిన్న వ్యాపారులు తమ జీవనోపాధిని కోల్పోయారని, దీనిని పరిష్కరించడానికి, ఎంపీ నిధులతో ఇక్కడ ఒక వాణిజ్య సముదాయాన్ని నిర్మించేందుకు అవకాశం కల్పించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరుకుంటున్నారని అన్నారు. కర్నూల్ కాన్సంషన్ సెంటర్, నియర్ మారుతీ హెూమ్స్, బాలాజీ నగర్, సంతోష్ నగర్, **Kurnool-518006 Ph: +0 85182 22333 | Email: byreddy shabari@sansad.nic.in** అన్నారు. స్టేషన్ ప్రాంగణంలో సేవలను అందించడం ద్వారా ప్రభావితమైన విక్రేతలకు పునరావాసం కల్పించడంతోపాటు ప్రయాణీకులకు మెరుగైన సేవలందించవచ్చు అని, నంద్యాల, పరిసర ప్రాంతాల ప్రజల విస్తృత ప్రయోజనాల దృష్ట్యా ఈ సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టడానికి మీరు జోక్యం చేసుకోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరుకుంటున్నారని వెంకటరంగయ్య ఎంపీ లెటర్ ద్వారా వివరించారు.దీంతో గుంటూరు రైల్వే డీ ఆర్ ఎం స్పందిస్తూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతులు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటా, ఎక్స్ లెటర్ మంజూరు అయింది, నంద్యాల రైల్వే స్టేషన్ లోని ట్రాన్స్ ఫోర్ట్ ప్లాట్ ఫారంను సమీపంలోని నందిపల్లె రైల్వే స్టేషన్ ను త్వరలో మార్పు చేస్తాం, నూనెపల్లి అండర్ రైల్వే ఫాస్ రోడ్డుకు భూసమస్య ఉంది, రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తే నిర్మాణం చేస్తాం, ఆధునిక రైల్వే స్టేషన్ గా నంద్యాల రైల్వే స్టేషన్ ను తీర్చిదిడదేందుకు పనులు జరుగుతున్నాయని వెంకటరంగయ్యకు హామీ ఇచ్చారు.

# ప్రారంభమైన కళారాధన “మాతృభూమికి కళార్చన” సాంస్కృతిక పోటీలు.

**ప్రారంభించిన రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి. -ఈ పోటీలు బాలలలో సృజనాత్మక శక్తులను వెలికి తీస్తాయి: డాక్టర్ రామకృష్ణారెడ్డి.**

**మొదటి రోజు లఘు చలనచిత్ర విశ్లేషణ, చిత్రపట విశ్లేషణ, లేఖా రచన, కవితా రచన, తెలుగులోనే మాట్లాడుదాం పోటీల నిర్వహణ.**



కళారాధన మాతృభూమికి కళార్చన పోటీలు ప్రారంభిస్తున్న రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి


లఘు చలనచిత్ర విశ్లేషణ పోటీ లో ప్రదర్శించిన షార్ట్ ఫిలిం తిలకిస్తున్న పోటీలో పాల్గొన్న బాలలు, అతిథులు


కళారాధన పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న డాక్టర్ రామకృష్ణారెడ్డి.


వివిధ పోటీలలో పాల్గొనడానికి వచ్చిన వివిధ పాఠశాల విద్యార్థులు

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 01:**

కళా రాధన, నంద్యాల సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో,నంద్యాల లయన్స్ క్లబ్, ఐఎంఏ సంయుక్త నిర్వహణలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక సంస్కృతి కమిషన్ సాంస్కృతిక శాఖ సహకారంతో ప్రతి ఏటా గత 24 సంవత్సరాలుగా నిర్వహించే “మాతృభూమికి కళార్చన” పోటీలు సోమవారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో ప్రారంభమయ్యాయి.

కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రావు అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కత్తిరించి పోటీలను ప్రారంభించారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి ఈ పోటీలను గత 24 సంవత్సరాలుగా వరుసగా ప్రారంభించడం విశేషం. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కళారాధన సాంస్కృతిక సంస్థ నంద్యాలలో గత 25 సంవత్సరాలుగా విద్యార్థులలో దేశభక్తి భావాలను పెంపొందించే దిశలో, వారిలోని సృజనాత్మక శక్తులను ప్రోత్సహించే విధంగా అనేక రకాల పోటీలను క్రమం తప్పకుండా నిర్వహించడం అభినందనీయమన్నారు.

కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఈ పోటీలను ఈ సంవత్సరం కళారాధన రజతోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కళారాధన సంస్థ 2000 సంవత్సరంలో స్థాపించడం జరిగిందని , రజతోత్సవ సందర్భంగా అనేక సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహించాలని ప్రణాళిక రూపొందించామని అందులో మొట్టమొదటి కార్యక్రమంగా వేసవిలో కళా సాధన లలిత కళల వేసవి శిక్షణ శిబిరం నిర్వహించామని, ఇప్పుడు మాతృభూమి కళార్చన పోటీలు ఈరోజు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పోటీలకు సంబంధించిన వివరాలను బాలాజీ కాంప్లెక్స్ లోఉన్న కళారాధన కార్యాలయంలో తెలుసుకోవచ్చని అన్నారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కళారాధన కార్య నిర్వాహక కార్యదర్శులు రవి ప్రకాష్, రంగనాథ్, గౌరవ సలహాదారు చిత్తలూరి రాంప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, జోన్ చైర్మన్ నిజాముద్దీన్,కార్యదర్శి తాతి రెడ్డి భాస్కర్ రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, కళారాధన సహాయ కార్యదర్శి నాగేంద్ర, కార్యాలయాలు కార్యదర్శులు వెంకటేశ్వర్లు, సూర్య , వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

మెదడుకు, ఆలోచనలకు పదును పెట్టే విశ్లేషణ పోటీలు

మొదటి రోజు లఘు చలనచిత్ర విశ్లేషణ,చిత్ర పట విశ్లేషణ, లేఖా రచన, కవితా రచన,పూర్తిగా తెలుగులో మాట్లాడడం పోటీలు నిర్వహించారు. డబ్బు విలువ తెలియజేసి, కష్ట పడితేనే ఫలితం దక్కుతుందని తెలిపే “విలువ” అనే లఘు చలనచిత్రాన్ని చూసి విద్యార్థులు విశ్లేషణ వ్యాసాలు రాశారు. పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలు అందజేశారు. మొదటిరోజు పోటీలలో వివిధ పాఠశాలలకు చెందిన 300 మంది బాలబాలికలు పాల్గొన్నారు.మంగళ వారం, బుధవారం పోటీలు, రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో

దేశభక్తి, సాధారణ సినీ,జానపద,శాస్త్రీయ పాటల పోటీలు సోలో మరియు బృంద విభాగాలలో మంగళవారం సబ్ జూనియర్, జూనియర్ విభాగాలకు బుధవారం సీనియర్ కేటగిరీలలో, వాద్య సంగీతం పోటీలు, మూకాభినయం, లఘు నాటికల పోటీలు నిర్వహిస్తారు.

# అభివృద్ధి, సంక్షేమకు కేరాఫ్ అడ్రస్ టీడీపీ ప్రభుత్వం.

**దేశంలోనే టాఫ్ 3 లో సీఎం చంద్రబాబు ఉన్నారు.**

**ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్లు, మినరల్ వాటర్ ప్లాంట్లు ప్రారంభించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా సెప్టెంబర్ 01:**
అభివృద్ధి, సంక్షేమ పథకాలకు కేరాఫ్ అడ్రస్ సీఎం చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వమేనని, దేశంలోనే టాఫ్ 3 లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలిచారని, ఆనాడు హైదరాబాద్ ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడంతో నేటికీ అక్కడి ప్రజలు సీఎం చంద్రబాబు గురించే మాట్లాడు కుంటున్నారని, చంద్రబాబు నాయకత్వంలో తాను ఎంపీగా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

సోమవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం తూర్పు, పరమట ప్రాతకోట గ్రామాల్లో, మిడ్తూరు మండలం కడుమూరు గ్రామాల్లో ఎంపీ నిధులతో నిర్మించిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్లు ప్రారంభించి, అర్హులకు ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన ఇప్పటికి ప్రజలు సిమెంట్ రోడ్లు, తాగునీటి కుళాయిలు, రక్షత మంచి నీటి ఓవర్ హెడ్ ట్యాంకులు, రైతులకు ఉపయోగపడే ఆయకట్టు రోడ్లు, చెక్ డ్యామ్ లు, కొత్త చెరువుల నిర్మాణం, ఎత్తిపోతల పథకాలు, సాగునీరు, తాగునీరు అందించిన అప్పటి ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి, తెలుగుదేశం ప్రభుత్వంలోనే అని చెప్పడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మధ్యలో ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఏమీ అభివృద్ధి చేయలేదని, గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని నియోజకవర్గం ప్రజలే చెబుతున్నారన్నారు. ఆనాడు సీఎం చంద్రబాబు నాయకుడు హైదరాబాద్ ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారు కాబట్టే నేటికీ అక్కడి ప్రజలు చంద్రబాబును గుర్తుపెట్టుకొని ఆయన సేవలను కొనియాడుతున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. సీఎం చంద్రబాబును చూసి ఎంతో నేర్చుకోవాల్చి ఉందన్నారు. రాష్ట్రం రైతులకు సాగునీరు అందిస్తూ పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి కృషి చేస్తున్నారని, మహిళా పక్షపతిగా సీఎం చంద్రబాబు ఇంట్లో చదువుకుంటున్న విద్యార్థులందరికి తల్లికివందనం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా, ఆర్ టీ సి లో స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత ప్రయాణం, ఒంటరి మహిళా, వృద్ధులు, వితంతు, దివ్యాంగులు తదితర అర్హులైన వారందరికీ ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్ అందిస్తూ ఆ కుటుంబాలకు సీఎం చంద్రబాబు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. మరో 30 ఏళ్ల రాష్ట్రం ఉమ్మడి ప్రభుత్వం కొనసాగేలా ప్రజలు దీవించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, పగిడ్యాల ఎం ఆర్ ఓ శివరాముడు, ఎం పి డి ఓ సుమిత్రమ్మ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ శివకుమార్, మిడ్తూరు ఎం ఆర్ ఓ శ్రీనివాసులు, ఎం పి డి ఓ రామయ్య, ఆర్ డబ్ల్యూ ఎస్ డి ఈ ఇగ్బాల్, ఈ ఓ ఆర్ డి సంజన్న, కడుమూరు సర్పంచ్ రత్నమ్మ, టీడీపీ సీనియర్ నాయకులు రామసుబ్బారెడ్డి, భగీరథ రెడ్డి, సీతారామిరెడ్డి, స్వామిరెడ్డి, రైల్వే జోనల్ వినియోగదారుల సలహా కమిటీ మెంబర్ నాగేశ్వరావు, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ మెంబర్ కురువ రమేష్, కె. శ్రీనివాసనాయకుడు, రామానాయకుడు, పైడిపాలెం నాగేశ్వరావు, నాగశేషులు, దశరథ రామిరెడ్డి, అల్లి ఉసెన్ తదితరులు పాల్గొన్నారు.

## బేడ బుడగ జంగం కులాన్ని ఎస్ సి జాబితాలో చేర్చాలని గళమెత్తిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఘన సన్మానం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఆగస్టు సెప్టెంబర్ 01:** సోమవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం లక్ష్మాపురం గ్రామంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని గ్రామ సర్పంచ్ బేడ బుడగ జంగం సిరిగిరి సుజాత, ఆ కుటుంబాల వారు ఘనంగా సన్మానం చేశారు. గ్రామ సుజాత మాట్లాడుతూ మా బేడ బుడగ జంగం కులం సమస్య గురించి ఢిల్లీలోని పార్లమెంట్ లో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడి మాకు మనో ధైర్యం కల్పించారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి పార్లమెంట్ కు బేడ బుడగ జంగం కులాన్ని ఎస్ సి రిజర్వేషన్ జాబితా లో చేర్చాలని పంపడం, అసెంబ్లీ తీర్మానం అమలు చేసి సంచార జాతి అయిన మా బేడ బుడగ జంగం కులాన్ని ఎస్ సి రిజర్వేషన్ జాబితాలో చేర్చాలని పార్లమెంట్ లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరడం సంతోషంగా ఉందని, అందువల్ల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ని మా గ్రామంలో ఘనంగా సన్మానం చేశాం అన్నారు. అదేవిధంగా మాగ్రామంలో శాశ్వత మంచినీటి పరిష్కారం ఓవర్ హెడ్ ట్యాంక్ మరియు బోర్ మోటార్ కు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్, మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం కొరకు. ఎంపీ కి వినతిపత్రం అందజేశామన్నారు.

## సెప్టెంబర్ 3 నుండి మధుమణి ఆసుపత్రి మెగా శస్త్ర చికిత్స వైద్య శిబిరం.

**మంగళవారం ప్రారంభించిన అన్న మంత్రి ఫరూక్, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

**35 వ ఉచిత చెవి,ముక్కు, గొంతు శస్త్ర చికిత్సల వైద్య శిబిరం.**

**ఎంపిక చేసిన వంద మంది పేదలకు ఉచిత శస్త్ర చికిత్సలు.**

**మూడవ తేదీ నుండి ఏడవ తేదీ వరకు ఉచిత ఓపిడి సేవలు, వినికిడి పరీక్షలు చేసి, అవసరమైన మందుల పంపిణీ.**



మంత్రి ఫరూక్ ను ఆహ్వానిస్తున్న డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవికృష్ణ

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 01:**

మధుమణి నర్సింగ్ హెూమ్ ఆధ్వర్యంలో ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ మధుసూదన రావు, డాక్టర్ నాగమణి, డాక్టర్ మణిదీప్ ల ఆధ్వర్యంలో సెప్టెంబర్ మూడవ తేదీ నుండి ఏడవ తేదీ వరకు వరుసగా 35 వ సంవత్సరం డాక్టర్ మధుసూదనరావు తల్లిదండ్రులు చిత్తలూరి వెంకట శెట్టి, పుల్లమ్మల జ్ఞాపకార్థం ఉచిత చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్సల శిబిరం నిర్వహిస్తున్నారు. డాక్టర్ మధుసూదన రావు, డాక్టర్ మణిదీప్, డాక్టర్ రోహిత్ ల తో పాటు,దేశంలో ప్రఖ్యాతి గాంచిన చెవి, ముక్కు, గొంతు శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ సంజయ్ అగర్వాల్, డాక్టర్ దుబే, డాక్టర్ దీపక్ హెల్దిపూర్, డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, డాక్టర్ హర్షద్ హుస్సేన్, డాక్టర్ పలని అప్పన్, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ శ్రీపతి నాయుడు ఎంపిక చేసిన వందమంది పేదలకు 50 లక్షల రూపాయల విలువచేసే శస్త్ర చికిత్సలు ఉచితంగా చేయడం జరుగుతుంది. ఈ శస్త్ర చికిత్సలకు అవసరమైన అనస్థీషియా సేవలు డాక్టర్ రవి కృష్ణ ,డాక్టర్ మాధవి అందజేస్తారు. మూడో తేదీ నుండి ఏడవ తేదీ వరకు ఓపిడిలో సేవలు కూడా ఉచితంగా అందజేసి మందులు ఉచితంగా పంపిణీ చేస్తారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు, వినికిడి పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుంది. శిబిరాన్ని ప్రారంభించ వలసిందిగా రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ ను క్యాంపు కార్యాలయంలో డాక్టర్ మధుసూదనరావు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ కలిసి ఆహ్వానించారు. శిబిరాన్ని సెప్టెంబర్ రెండవ తేదీ, మంగళవారం మంత్రి ఫరూక్, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభిస్తారు.

# నంద్యాలలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 01:**
నంద్యాల టౌన్ 8 వ వార్డు సచివాలయం పక్కన లింగమయ్య వీధిలో 8 వార్డు టిడిపి ఇంచార్జ్ ఉప్పరి సుబ్రహ్మణ్యం, క్లస్టర్ ఇంచార్జ్ ఉప్పరి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో లబ్ధిదారుకు స్వయంగా ఇంటింటికి వెళ్లి పింఛన్లను రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు కే దక్కిందని అన్నారు. అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారని అన్నారు. గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని, ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారని, టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చెప్పిన మాట ప్రకారం 3000/- రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలా ప్రతినెల 1వ తేదీనే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఒకటవ తేదీ ఆదివారం వస్తే 31వ తేదీనే వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు .ఈరోజు 1 సెప్టెంబర్ 2025 వ తేదీన నంద్యాల 8 వార్డు లోని లింగమయ్య వీధిలో పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .అలాగే నంద్యాలలో అన్ని వార్డులలో, అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . అనంతరం టిడిపి అభిమాని ఫిరోజ్ (గాంధీ) పింఛన్ లబ్ధిదారులకు అల్పాహార విందును ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల కమిషనర్ శేషన్న , పిడి వెంకట దాస్, పసుపులేటి నారాయణ, మాజీ కౌన్సిలర్ రవికుమార్, బింగుమల్లె శ్యామ్ సుందర్ గుప్తా, మైమూన్, నాగలక్ష్మి, దండు సత్యం, రాముడు, గౌస్, ఉదయ్, షబ్బీర్, అంగం శ్రీనివాసులు, 19 వ వార్డు టిడిపి ఇంచార్జి షేక్ మున్నా, 15 వార్డు టిడిపి ఇంచార్జ్ ఎబినేజర్,15 వార్డ్ టీడీపీ సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రభ
తెలుగు దినపత్రిక
మంగళవారం 2 సెప్టెంబర్ 2025

## అధికారుల నిర్లక్ష్యం ప్రజల ప్రాణం ల పోతున్నయ్..?

**యంగటి స్వామి మద్దిలేటి స్వామి రోడ్డు మరమ్మతులు చేపట్టాలి.**

**అధికారుల దృష్టి కి తీసుకొని వెళ్ళనా సిపిఐ నాయకులు.**

**ఇప్పటికైనా స్పందించలని డోన్ లొ స్పందన లొ జిల్లా కలెక్టర్ ని కలిసిన సిపిఐ నాయకులు.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా, సెప్టెంబర్ 01:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బనగానపల్లె మండలం సమితి ఆధ్వర్యంలో యాగంటి నుండి ఫతేనగర్ కటిక వాణికుంట అంబాపురం గ్రామాల మీదుగా మద్దిలేటి స్వామి కి వెళ్లే రహదారి ఇరుకుగా ఉండి ప్రహరీ గోడలు కోల్పోవడంతో ఆయా గ్రామ ప్రజలు భక్తులు కొన్ని ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో ప్రాణాలు కోల్పోయారు మరికొందరు గాయాల పాలయ్యారు ఏదైతే ఫతేనగర్ కటికమనుకుంట అంబాపురం గ్రామ ప్రజలు ఈ దారిలో వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు.కావున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బనగానపల్లె మండల సమితి ఆధ్వర్యంలో డోన్ లో జరుగుతున్న స్పందన కార్యక్రమంలో నంద్యాల జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ప్రజల ప్రాణాలు కాపాడాలని విన్నవించడం జరిగింది.ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య బనగానపల్లె మండల కార్యదర్శి శివయ్య జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి పాల్గొని అధికారులకు విన్నవించుకోవడం జరిగింది.

## పీజీ ఆర్ఎస్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి.

**అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపరాదు.**

**జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా, సెప్టెంబర్ 01:** అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి .విష్ణు చరణ్ పేర్కొన్నారు.
సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.
ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి .విష్ణు చరణ్ మాట్లాడుతూ....ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను అధికారులు నిర్లక్ష్యం చూపకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రజలు జిల్లా నలుమూలల నుంచి ఎన్నో వ్యయ ప్రయాసాల కోర్చి తమ సమస్యల పరిష్కారం కోసం పిజిఆర్ఎస్ సమావేశానికి వస్తుంటారని అధికారులు వారి సమస్యలను గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్మెంట్ వారికి అర్థమయ్యే విధంగా స్పష్టంగా ఇవ్వాలన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా నిర్దేశించిన గడువు లోపల పరిష్కరించాలన్నారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని దరఖాస్తులు**


1. మిడుతూరు మండలం, అలగనూరు గ్రామానికి చెందిన బోయ వెంకటసుబ్బయ్య మండలంలో ఉన్న అక్రమ విద్యుత్ కనెక్షన్లను తొలగించి నిజమైన రైతులకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. 2. డోన్ మండలం, డోన్ గ్రామానికి చెందిన ఎస్ . గంగాధర్ తనకు సొంతిల్లు లేక బాడిగంటిలో ఉంటున్నానని గృహనిర్మాణ పథకం ద్వారా తనకు ఇంటి స్థలం మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్కు అర్జీ సమర్పించారు.
3.రుద్రవరం మండలం, చిన్నకంబలూరు గ్రామానికి చెందిన... ఎస్ నాగరాజు తనకు రేషన్ కార్డు లేక ప్రభుత్వ పథకాలు అందడం లేదని రేషన్ కార్డు మంజూరు చేయించాలని జాయింట్ కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.ఇంకా ఈ కార్యక్రమంలో పలు సమస్యలపై బాధితులు జాయింట్ కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల మున్సిపాలిటీలో.. రెవెన్యూ అధికారుల లీలలు..!

- **నంద్యాల మున్సిపాలిటీలో పేరుకుపోతున్న ఫైల్స్.**
- **ఫైల్ ఒకే చేయాలంటే ఎంత ఇవ్వాలి.?**
- **ఫైల్ చూడాలన్నా... ఒకే చేయాలన్నా ఎంత ఇవ్వాలి.?**
- **పైసలు ఇస్తే ఒకే...లేదంటే చెప్పులు అరగాల్సిందేనా.?**
- **రెవెన్యూ అధికారుల తీరు.. మున్సిపాలిటీకి గండి**
- **కమర్షియల్ ను రెసిడెన్షియల్ గా మార్చి దండుకుంటున్నారా.?**
- **ఇంటి పన్నులు,ఖాళీ స్థలాల పన్నులు,పేరు మార్పు ఆదాయ వనరులా.**
- **మనిషిని బట్టి ఒకొక్క ఫైల్ కు ఒక రేట్ ఫిక్స్ చేశారా**
- **పన్ను బకాయిదారుల వివరాలు గోప్యం.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 01:** నంద్యాల మున్సిపల్ రెవెన్యూ అధికారుల లీలలు ఒక్కొకటి బయటపడుతున్నాయి.మున్సిపల్ కార్యాలయంలో అడుగుపెట్టాలంటే భయపడే పరిస్థితి దాపురించింది.మున్సిపల్ రెవెన్యూలో ఫైల్ ఒకే కావడానికి ఎన్ని రోజుల సమయం పడుతుందని అడిగితే సమాధానం దొరకని ప్రశ్నగా మిగిలిపోతుంది.మున్సిపాలిటీలో ఫైల్స్ పేరుకొని పోతున్నాయని తెలుస్తోంది.చెయ్యి తడపందే ఫైల్స్ ఒకే కావని తెలుస్తోంది.ఫైల్ ఒకే చేయాలంటే ఇంత ఇవ్వాలనే నియమం పెట్టుకున్నట్టు తెలుస్తోంది.ఫైల్ చూడాలన్నా,ఒకే చేయాలన్నా ఎంత ఇవ్వాలో ప్రజలకు అర్థం కానీ పరిస్థితి నెలకొంది.ఫైల్ కు పైసలు ఇస్తేనే ఒకే చేస్తున్నారని,పైసలు ఇవ్వని వారికి చెప్పులు అరిగేలా తిప్పుతున్నట్టు సమాచారం.రెవెన్యూ అధికారుల తీరుకు మున్సిపాలిటీకి గండి పడుతున్నా అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారో మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోతుంది.ఫైల్స్ ఒకే కావాలంటే మనిషిని బట్టి ఒకొక్క ఫైల్ కు ఒకొక్క రేటు పెట్టినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.కమర్షియల్ ను రెసిడెన్షియల్ గా మార్చి ఆదాయవనరులుగా చేసుకుంటున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.ఇంటి పన్నులు,ఖాళీ స్థలాల పన్నులు,పేరు మార్పు ఆదాయవనరులు రెవెన్యూ శాఖలో కీలకం.పన్ను బకాయిదారుల వివరాలు సైతం గోప్యం.నంద్యాల మున్సిపాలిటీకి స్టేటస్ సింబల్" గోప్యం" పేటెంట్ హక్కులు తీసుకున్నారని తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే నంద్యాల మున్సిపాలిటీలో రెవెన్యూ శాఖ కీ రోల్ పాత్ర.రెవెన్యూ అధికారులు విధులు సక్రమంగా పనిచేస్తే అభివృద్ధి రేసు గుర్రం లా పరుగుపెడుతుంది.స్వలాభం కోసం పోటీ పడడంతో అభివృద్ధి కుంటుపడుతుంది. రెవెన్యూ శాఖలో ప్రధానంగా ఇంటి పన్నులు,ఖాళీ స్థలాల పన్నులు,పేరు మార్పు,సాల్వెంట్ సర్టిఫికెట్,మున్సిపల్ దుకాణాల పన్నులు,మార్కెట్ వేలం పాటలు,ఇతర పన్నులు వసూళ్లు చేయడం,అనుమతులు ఇవ్వడం ఈ శాఖ పని.పట్టణంలో నివసించే ప్రతి ఒక్కరికి ఈ శాఖతో సంబంధం ఉంటుంది.నంద్యాల జిల్లా కావడం, సాఫ్ట్వేర్ ఉద్యోగాలు వస్తుండడంతో సొంతింటి కలలు కొందరు నెరవేర్చుకుంటున్నారు.ఈ నేపథ్యంలోనే కొందరు స్థలాలు కొనుగోలు చేసి ఇళ్లు కట్టుకుంటున్నారు,మరి కొందరు కట్టిన ఇళ్ళు,అపార్ట్మెంట్ లు కొనుగోలు చేస్తున్నారు.అమ్మినవారి నుంచి కొనుగోలు చేసిన వారు యజమాని పేరు మార్పు చేసుకోవాలంటే,మనిషిని,ఇంటిని బేరీజు వేసుకొని 5 వేల నుంచి మొదలు పెట్టి 30 నుంచి 40 వేలు ఇస్తేనే ఫైల్స్ కదులుతున్నాయి ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఖాళీ స్థలాలు ఎన్ని ఉన్నాయో వారికి తప్ప ఎవరికి తెలియదు.కొందరు ఖాళీ స్థలాల యజమానులు నుంచి ఆరా కోట తీసుకొని మున్సిపాలిటీకి గండి కొడుతున్నారు. మరో విశేషం ఏమంటే ఇంటి యజమానులు వివరాలు తెలియవు, కొందరు విదేశాల్లో ఉన్నారని చెపుతూ వారి నుంచి మాత్రం డబ్బులు వసూళ్లు చేస్తూ నొక్కిస్తున్నారని తెలుస్తోంది. వ్యాపారం జరిగే ప్రదేశాల్లో కమర్షియల్ పన్నులు వేయకుండా రెసిడెన్షియల్ పన్నులు వేసి ప్రతి ఏడాది వారి నుంచి డబ్బులు తీసుకుంటున్నట్టు సమాచారం.ఇప్పటికీ అసెస్మెంట్ పూర్తి వివరాలు గోప్యం.మరి కొన్ని ప్రాంతాల్లో పాత ఇళ్లు పడగొట్టి కొత్త ఇల్లు కట్టిన వారి కొలతల్లో తేడాలు చూపిస్తూ పన్నులు వేస్తున్నట్టు సమాచారం.పన్నుల బకాయిలు ఎన్ని ఉన్నాయి,వాటి వివరాలు అడిగితే గోప్యం.అధికారులు ఇప్పటికైనా కలిశారు ఎన్ని ఉన్నాయి.ఎన్నిటికీ వసూళ్లు చేస్తున్నారు.రెసిడెన్షియల్ ఎన్ని,కమర్షియల్ ఎన్ని,ప్రతి నెల పేరు మార్పిడులు ఎన్ని చేస్తున్నారు,పెండింగ్ ఫైల్స్ ఎన్ని ఉన్నాయో శ్వేతపత్రం ఇవ్వగలరా ఆలోచించండి.పన్నులు వసూళ్లు చేసి నంద్యాలకు అభివృద్ధి చేయండి.విధుల్లో నిర్లక్షం వహిస్తున్న రెవెన్యూ అధికారులు,సిబ్బంది పై శాఖాపరమైన చర్యలు తీసుకుంటే కానీ నంద్యాల బాగుపడదు.



## సోలార్ పవర్ ప్రాజెక్టులో.. రెవెన్యూ అధికారుల చేతివాటం..!



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా, సెప్టెంబర్ 01:** నంద్యాల జిల్లా పాణ్యం మండలం పిన్నాపురం గ్రామం ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సోలార్ పవర్ ప్రాజెక్టు నందు వేలాది ఎకరాల ప్రభుత్వ భూమి అందులో గిరిజన తెగకు చెందిన చెంచుల భూములు కొన్ని సంవత్సరాలుగా భూవివాదం మధ్యవర్తులతో రెవెన్యూ అధికారుల చేతివాటం నకిలీ ఫ్యామిలీ సర్టిఫికెట్ తో దర్జాగా పరిహారం అందుకుంటున్న భూ బకాసురులు తప్పుడు నివేదిక సమర్పించి ఫ్యామిలీ సర్టిఫికెట్ ఇచ్చిన రెవెన్యూ అధికారులపై చర్యలేవి? భూములు కలిగిన సరియైన గిరిజన వారసులకు న్యాయం జరిగేనా వివాదాల సుడిగుండంలో పాణ్యం తహసిల్దార్ ఆఫీస్ కోట్ల విలువైన భూములు కొట్టేయడానికి ప్రయత్నం చేసిన ప్రభుత్వ అధికారులు గతంలో ఇక్కడ పనిచేసిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ లీలలు ఆర్ ఓ ఆర్ ఎస్ ఆర్ చుక్కల భూమి స్థానాల్లో దాదాపు 150 ఎకరాలు తమ పూర్వీకుల పేర్లను పాస్ బుక్కులలో ముద్రించి సుమారు 150 ఎకరాలు తారుమారు చేసిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ అతనితో పాటు మరో ఐదుగురిపై కేసులు పెట్టిన పోలీసులు. సస్పెండ్ అయ్యి తిరిగి మళ్ళీ ఉద్యోగంలో చేరిన ఆర్ ఐ పిన్నాపురంలో ఇటువంటి ఘటనలు కోకొల్లలు. పిన్నాపురం గ్రామ పొలాలకు రెక్కలొచ్చాయి. సోలార్ పరిశ్రమ ఏర్పాటుతో సాగయ్యే పొలాలతో పాటు,కొండ గుట్టలు కూడా లక్షలు పలుకుతున్నాయి.సాగుకు పనికిరాని ఖాళీ స్థలాలకు మేమే వారసులం అంటూ తెరపైకి నకిలీ వారసులు మేమే వారసులం అంటూ లక్షల పరిహారం మాకే ఇవ్వాలంటూ రోజుకు ఒక వివాదం బయటికి వస్తుంది. పరిహారంపై కన్నేసిన కొందరు రెవెన్యూ అధికారులతో కలిసి అక్రమాలకు పాల్పడుతున్నారు.



రెవెన్యూ రికార్డులను తారుమారు చేస్తూ ఎన్నో వివాదాలకు కారణం అవుతున్న అధికారులు. గత కొన్ని రోజుల క్రితం ఒక మహిళ ఆ భూములకు తానే వారసురాలంటూ ఫ్యామిలీ సర్టిఫికెట్ లాయర్ ద్వారా నోటరీ సృష్టించి గిరిజనుడు పొలాన్ని ఆన్లైన్ చేసుకున్నారు ఆ వివాదాస్పద భూమిపై పేరు మార్చి విక్రయాలు కూడా చేశారు.ఆ మహిళ తప్పుడు నివేదిక సమర్పించినా, రెవెన్యూ అధికారులు చూసి చూడకుండా ఉండటం మరియు ఎలాంటి విచారణ చేపట్టకుండా ఆ మహిళ ఆ పొలానికి వారసురాలంటూ చెప్పటం గమనార్హం. ఇందులో



ఉన్న రెవెన్యూ అధికారుల పాత్ర పై చర్యలు తీసుకోరా అంటూ పిన్నాపురం ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్న వైనం. కోట్ల విలువైన భూములను కొట్టేయాలని తహసిల్దార్ ఆఫీస్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న మధ్య దళారులు.ఇప్పటికైనా పాణ్యం తహసిల్దార్, జిల్లా కలెక్టర్. న్యాయ బద్దంగా అసలు వారసులకు న్యాయం చేయాలని గిరిజనులు పాణ్యం గ్రామ చెంచు కులస్తులు కోరుకుంటున్నారు.న్యాయం జరుగని పక్షంలో కోర్టుకు వెళ్ళటానికి కూడా సిద్ధంగా ఉన్నామని అటవీశాఖ మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ని కలవటానికి వెళ్తున్నామని చెంచులు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో జిల్లాను మొదటి స్థానంలో ఉంచండి.

**నిర్ణీత గడువులోగా అర్జీలు పరిష్కారం కావాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి డోన్, సెప్టెంబరు, 01:** ప్రజా సమస్యల పరిష్కారంలో జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.సోమవారం డోన్ డివిజన్ కేంద్రంలోని డోన్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీదారుల పట్ల అధికారులు బాధ్యతయుతంగా వ్యవహరిస్తూ త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలన్నారు.
అర్జీదారుల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ లో ఆళ్లగడ్డ, బండి ఆత్మకూరు, కొత్తపల్లి, పగిడ్యాల, ఉయ్యాలవాడ మండలాల్లో మిశ్రమ స్పందన వస్తుందని అందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.
ప్రజా సమస్యల పరిష్కారం వేదిక కార్యక్రమంలో ఎక్కువగా భూ సమస్యలు వస్తున్నాయని రెవెన్యూ అధికారులు భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు భూ సమస్యలు పరిష్కరించాలన్నారు. రానున్న రోజుల్లో అర్జీలను ఆడిట్ చేసే సమయంలో అర్జీదారుని వాయిస్ కూడా వారి సమ్మతితో రికార్డు చేసి పంపాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అందుకు అధికారులు జాగ్రత్తగా అర్జీలను పరిష్కరించాలన్నారు.
జిల్లాలో వినాయక చవితి నిమజ్జన వేడుకలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిర్వహించేలా కృషి చేసిన జిల్లా అధికారులకు కలెక్టర్ అభినందించారు. అదే విధంగా జిల్లాలో పరిశుభ్రత, పారిశుద్ధ్యం చర్యలు తీసుకోవాలని మున్సిపల్, నీటి వనరులు, మత్స్యశాఖ, ఆర్ అండ్ బి, అగ్నిమాపక శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం కౌశలం అనే యాప్ ద్వారా పదవ తరగతి నుండి పై చదువులు చదివిన యువత వివరాలను నమోదు చేయడం జరుగుతోందన్నారు. తద్వారా రాష్ట్రంలో సుమారుగా ఐదు లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

**పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన కొన్ని అర్జీలు**

1.పాపిలి మండలం, పిఆర్ గ్రామానికి చెందిన వడ్డే వెంకటరాముడు తనకు పిఎం కిసాన్ పథకం వర్తించలేదని అధికారులు పరిశీలించి పీఎం కిసాన్ పథకాన్ని వర్తింపజేయాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.
2.డోన్ మండలం డోన్ గ్రామానికి చెందిన పెద్ద సుబ్బయ్య తనకు రేషన్ కార్డు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్కు అర్జీ సమర్పించారు. 3.పాపిలి మండలం, పాపిలి గ్రామానికి చెందిన ఎస్. వేదవతి తాను డిగ్రీ వరకు చదువుకున్నారని తనకు ఉపాధి కల్పించాలని పిజిఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.ఇంకా ఈ కార్యక్రమంలో డోన్ డివిజన్ నుంచి ప్రజల వివిధ సమస్యలపై జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు దరఖాస్తులు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో డోన్ ఆర్డీఓ నరసింహులు, మున్సిపల్ కమీషనర్ ఎస్.ప్రసాద్ గౌడ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# చంద్రబాబు 30 ఏళ్ల అనుభవం

**చంద్రబాబు రాజకీయ ప్రస్తానంలో ఎన్నో మైలురాళ్లు**

**హైటెక్ సిటీతో దశ మార్చిన రాజకీయ మేధావి**

**ఉమ్మడి ఎపిలో సరికొత్త రాజకీయాలకు శ్రీకారం**

**అభినందనలు కురిపిస్తున్న తెలుగు తమ్ముళ్లు**



అమరావతి,**సెప్టెంబర్ 1 ఆంధ్ర ప్రగతి**
 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన నేతగా చంద్రబాబు రికార్డు సృష్టించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేతలు ఎందరో ఉన్నా, పాలనాపరంగా సంస్కరణలు, మార్పులు తీసుకుని వచ్చిన నేతగా చంద్రబాబు ముందుంటారు. దీర్ఘ కాలం రాజకీయాల్లో కొనసాగుతూ.. ముఖ్యమంత్రిగా కూడా రికార్డులు సృష్టించిన నేతగా ప్రస్తుత ఎపి సీఎం నారా చంద్రబాబు నాయుడు పేరు చెప్పుకోవాల్సిందే. ఉమ్మడి ఆంధప్రదేశ్ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న చంద్రబాబు.. ఇప్పుడు తన రాజకీయ జీవితంలో మరో కీలక మైలురాయిని చేరుకున్నారు. చంద్రబాబు ÷రిదటిసారిగా ఉమ్మడి ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి 30 ఏళ్లు పూర్తి చేసుకున్నారు.. ఆయన 1995 సెప్టెంబర్ 1వ తేదీన తొలిసారిగా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర సీఎంగా బాధ్యతలు స్వీకరించారు.. ఈ సుదీర్ఘ నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో అనేక ఒడిదుడుకులను.. ఎత్తుపల్లాలను చూసిన ఆయన.. ఎన్నో ఆరోపణలు, విమర్శలకు కూడా ఎదుర్కొన్నారు.. అయితే పాలనాపరంగా కొత్త ఒరవడి సృష్టించారనే చెప్పాలి. తన రాజకీయ జీవితంలో మరో మైలు రాయిని చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడుకు టీడీపీ నేతలు తెలుగు నేల గర్వించే నాయకుడు అంటూ .. శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.. తెలుగు రాష్ట్రాల ప్రగతికి దార్శనికుడు.. యువతకు భవిష్యత్తు చూపిన మార్గదర్శి.. ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్ళిన ఆద్యుడు.. పేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు.. మన చంద్రబాబు నాయుడు అని అభినందిస్తున్నారు. తొలి సారి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ప్రజా సంకల్పమే శ్వాసగా, రాష్ట్ర ప్రగతినే లక్ష్యంగా పెట్టుకున్న విజనరీ నేతకు అభినందనలు అంటూ టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అభినందనలు తెలిపారు. 30 సంవత్సరాల క్రితం చంద్రబాబు నాయుడు మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆంధప్రదేశ్ ఆశయాలకు అనుగుణంగా.. అభివృద్ధివైపు వేగంగా అడుగులు వేసే యుగం ప్రారంభమైంది. పాలనను సాంకేతికతతో సమకూర్చడం నుండి పెట్టుబడి మరియు ఉద్యోగాలను ఉత్ప్రేరకపరచడం వరకు, ఈ ప్రయాణం అవకాశాలను వాస్తవికతగా.. ఆకాంక్షలను మన్నికైన సంస్థలుగా మార్చడం గురించి. హైటెక్ సిటీ–, జీనోమ్ వ్యాలీ.. కొత్త సాంకేతిక గుర్తింపును శక్తివంతం చేయడం నుండి, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న పట్టణీకరణను నిర్మించాలనే మన సంకల్పాన్ని సూచించే అమరావతి వరకు, ఆయన నాయకత్వం ఆవిష్కరణ, మౌలిక సదుపాయాల కల్పన.. జవాబుదారీతనం, స్థితిస్థాపక మౌలిక సదుపాయాల నిర్మాణం, డేటా ఆధారిత సేవలు, పౌరులు మరియు సంస్థలను ఒకే విధంగా శక్తివంతం చేసే వేదికలతో మిళితం చేసింది. పేదరిక నిర్మూలన పథకాలు మరియు రిజర్వేషన్ విధానాలను సృష్టించడం ద్వారా, చంద్రబాబు పదవీకాలం సామాజిక న్యాయం మరియు బలహీనుల సాధికారతలో గణనీయమైన మెరుగుదలతో గుర్తించబడిందని పేర్కొన్నారు లోకేష్.. తెలుగుదేశం పార్టీ.. 1994 ఎన్నికల్లో గ్రాండ్ విక్టరీ కొట్టిన తర్వాత ఎన్టీఆర్ స్థానంలో నారా చంద్రబాబు టీడీఎల్పీ నేతగా ఎన్నికయ్యారు. ఇక, సెప్టెంబర్ 1వ తేదీ 1995న తొలిసారిగా ఉమ్మడి ఆంధప్రదేశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. చిత్తూరు జిల్లా నారావారిపల్లెలో ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఆయన.. విద్యార్థి దశ నుంచే రాజకీయాలవైపు అడుగులు వేశారు.. కాంగ్రెస్ పార్టీలో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన.. ఆ తర్వాత తెలుగు దేశం పార్టీలో చేరి.. అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి.. దేశ రాజకీయాలను ప్రభావితం చేసే స్థానానికి వెళ్లారు.. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే, పరిపాలనలో వినూత్న సంస్కరణలను ప్రారంభించిన చంద్రబాబు.. పీపుల్స్ గవర్నమెంట్, జన్మ భూమి, శ్రమదానం.. వంటి కార్యక్రమాలతో ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజలకు చేరువ చేశారు.. టెక్నాలజీ పట్ల తన దార్శనికతతో, హైదరాబాద్‌లో హైటెక్ సిటీ– నిర్మాణానికి పునాది పడేలా చేశారు.. ఇది ఐటీ– రంగంలో ఐక్య ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో నిలిపిందంటే అతిశయోక్తి కాదు.. రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా.. జాతీయ స్థాయిలో కూడా కీలక భూమి పోషించారు చంద్రబాబు.. కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటులో, ఇద్దరు ప్రధానుల ఎంపికలో ఆయన కీలకంగా వ్యవహరించారు.. 2004 మరియు 2009 ఎన్నికలలో వరుస పరాజయాల తర్వాత, పదేళ్లపాటు– ప్రతిపక్ష నేతగా కొనసాగారు. ఆ సమయంలో, ప్రజా సమస్యలపై పోరాడటానికి మరియు పార్టీని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకున్నారు.. పాదయాత్ర చేపట్టారు. ఇక, రాష్ట్ర విభజన తర్వాత, 2014లో నవ్యాంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.. హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా 10 ఏళ్ల పాటు– అవకాశం ఉన్నా.. విజయవాడకు వెళ్లి. రాజధాని అమరావతి నిర్మాణాన్ని ప్రారంభించారు.. ఆ తర్వాత ఎన్నికల్లో ఆయన ఓటమి పాలై.. అమరావతి నిర్మాణం ఆగిపోగా.. ఇటీవలి ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని అందుకుంది టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి.. దీంతో, నాల్గోసారి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి చంద్రబాబు.. మరోసారి అమరావతి నిర్మాణంపై దృష్టిసారించారు.. ఓవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి.. ప్రాజెక్టులు పూర్తి.. పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు..

# రష్యా చమురుతో భారత్ వ్యాపారం

**పరోక్షంగా రష్యాకు భారత్ సహకారం -మరోమారు నోరుపారేసుకున్న నవారో**



వాషింగ్టన్,**సెప్టెంబర్ 1 ఆంధ్ర ప్రగతి** అమెరికా రోజురోజుకూ భారతదేశంపై ఒత్తిడిని పెంచేందుకు ప్రయత్నిస్తోంది. ఒకపక్క రష్యా, చైనా వంటి దేశాలతో స్నేహం చేసేందుకు మోడీ చేస్తున్న ప్రయత్నాలు అమెరికాకు అస్సలు మింగుడు బడటం లేదు. భారత్ ఒక చిన్న ప్లేయర్ కాదని దానిని జాగ్రత్తగా డీల్ చేయాలంటూ చాలా మంది సూచిస్తున్నప్పటికీ అమెరికా అధికార వర్గాలు మాత్రం తమ ఆరోపణలను ముమ్మరం చేస్తున్నారు. ఈ క్రమంలోనే కేవలం వారం రోజుల్లో రెండోసారి యూఎస్ వైట్ హౌస్ ట్రేడ్ అడ్వైజర్ పీటర్ నవారో ఇండియాపై అటాక్ చేశారు. ఈసారి ఆయన భారత్ రష్యా నుంచి క్రూడ్ ఆయిల్ కొనుగోళ్లను 'బ్రాహ్మిన్స్ ప్రాఫిటరింగ్..' అంటూ సంచలన కామెంట్స్ చేశారు. భారతదేశంలోని ప్రజల ప్రయోజనాల కంటే ప్రభుత్వానికి సంపన్న వర్గాల లాభాలే ముఖ్యమయ్యాయి అంటూ నవారో సూటిగా మోడీ ప్రభుత్వాన్ని నింధించారు. రష్యా నుంచి తక్కువ రేటు–కు వస్తున్న క్రూడ్ ఆయిల్ కొంటున్న భారతదేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు– రిఫైనరీలు.. వాటిని శుద్ధి చేసి పెట్రోల్, డీజిల్ సహా ఇతర పెట్రోలియం ఉత్పత్తులుగా మార్చు యూరప్, ఆఫ్రికా, ఆసియా మార్కెట్లకు అధిక ధరకు అమ్ముతూ పెద్ద లాభాలు పొందుతున్నారని పీటర్ నవారో పేర్కొన్నారు. దీనివల్ల భారతదేశంలోని సంపన్న కుటుంబాలు, ముఖ్యమైన బిజినెస్ ఫ్యామిలీలకు లాభపడుతున్నాయే తప్ప సగటు– భారతీయుడికి ఎలాంటి తగ్గింపు ప్రయోజనం దక్కటం లేదని నవారో అన్నారు. ఈ పద్ధతిలో ఇప్పటికే భారత సంపన్న వ్యాపార వర్గాలు దాదాపు 16 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలు లక్ష 36వేల కోట్ల రూపాయలకు పైగా లాభాలను తమ జేబులో వేసుకున్నాయని ఆరోపించారు. భారత్ రష్యా చమురు వ్యాపారానికి ఒక ప్రాసెసింగ్ కేంద్రంగా మారిందంటూ కామెంట్ చేశారు. దీనికి అర్థం రష్యా క్రూడాయిల్ ఇండియాలో రిఫైన్ చేయబడి ప్రపంచ వ్యాప్తంగా ఇతర దేశాలకు ఎగుమతి అవుతోందని.. దీని వల్ల పరోక్షంగా రష్యా ఆర్థికంగా యుద్ధం వల్ల దెబ్బతినకుండా అవసరమైన నిధులను సమకూర్చుకుంటోందని నవారో అభిప్రాయపడ్డారు. ఇండియా
చేస్తున్న ఈ బిజినెస్ వల్ల రష్యా యుద్ధం మరింత కాలం కొనసాగించటానికి, తనను తాను ఆర్థికంగా నిలదొక్కుకోవటానికి ఉపయోగపడుతోందన్నారు. ఈ చర్యలు అమెరికా, యూరోపియన్ దేశాలపై అదనపు భారాన్ని కలిగిస్తున్నాయని, తమ దేశంలోని ప్రజలు యుద్ధ భారాన్ని మోయాల్సి వస్తోందని చురకలు అంటించారు. ఈ క్రమంలో అమెరికా భారతదేశంపై 50 శాతం సుంకాలు విధించటం సరైనదేనని సమర్థించారు. అయితే నవారో లేదా అమెరికా ప్రభుత్వం రష్యా చమురు కొనుగోళ్లపై చేస్తున్న ఆరోపణలను భారత్ కూడీ తీవ్రంగానే తిప్పికొడుతోంది. మీకు భారత్ నుంచి ఇంధనం, రిఫైన్డ్ ఉత్పత్తులు కొనటం ఇబ్బందిగా ఉంటే మానుకోమని యూరప్, అమెరికాకు సూటిగా చెప్పేశారు భారత విదేశాంగ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్. ఇష్టం లేనప్పుడు వదిలేయచ్చుగా అంటూ యూఎస్, యూరప్ తీరుపై కామెంట్ చేశారు. అయితే భారతదేశంలోని రాజకీయ విశ్లేషకులు నవారో కామెంట్స్ తొందరపాటు– వ్యాఖ్యలంటూ ఖండిస్తున్నారు. ఈ పరిస్థితులు యూఎస్ భారత్ స్నేహబంధానికి బీటలు వారేలా చేస్తున్నాయని అంటున్నారు.

# అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం

**విపత్తు కారణంగా 622 మంది మృత్యువాత**

**మరో 1500 మంది వరకు క్షతగాత్రులు**



కాబూల్, **సెప్టెంబర్ 1 ఆంధ్ర ప్రగతి** : అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది. పాకిస్థాన్ సరిహద్దులోని కునార్ ప్రావిన్స్‌లో రిక్టర్ స్కేల్‌పై 6.0 తీవ్రత నమోదైంది. ఈ ఘోర విపత్తు కారణంగా 622 మంది మరణించినట్లు– ఆ దేశ అధికారిక మీడియా సంస్థ రేడియో టెలివిజన్ అఫ్గానిస్థాన్ వెల్లడించింది. మరో 1500 మంది వరకు గాయపడినట్లు– తెలిపింది. యూఎస్ జియోలాజికల్ సర్వే వివరాల ప్రకారం.. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు– వెల్లడైంది. 8 కిలోమీటర్ల లోతులో అది కేంద్రీకృతమై ఉంది. ఆదివారం అర్ధరాత్రి 11.47 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించినట్లు– అధికారులు తెలిపారు. ఘోర విపత్తు కారణంగా కునార్ ప్రావిన్స్ తీవ్రంగా ప్రభావితమైనట్లు– సమాచారం. భూకంప తీవ్రతకు సంబంధించిన పలు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. బాధితులకు అత్యవసర సహాయం అవసరమని పలువురు పోస్టులు పెడుతున్నారు. భూకంపం కారణంగా పలు గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని వార్దక్ ప్రావిన్స్ మాజీ మేయర్ జరీఫా ఘఫ్పారీ పోస్టు పెట్టారు. ఈ విపత్తు ధాటికి పలు కుటుంబాలు కకావికలమైనట్లు పేర్కొన్నారు. 'అఫ్గానిస్థాన్‌లోని కునార్, నోరిస్థాన్, నంగర్హార్ ప్రావిన్స్‌లు భూకంపం కారణంగా తీవ్రంగా నష్టపోయాయి. ఇళ్లు కూలిపోవడంతో పలు కుటు–ంబాలు వీధిన పడ్డాయి. వారి జీవితం అగమ్యగోచరంగా మారింది. గ్రామాల్లోని మహిళలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర గాయాలపాలై ఇక్కట్లు– ఎదుర్కొంటు–న్నారు. బాధితుల పరిస్థితి దుర్భరంగా ఉంది. అసమర్థ తాలిబన్ ప్రభుత్వం ఈ విపత్తును ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా లేదు. ఈ సమయంలో కునార్ ప్రజలకు సాయం అత్యవసరం. అంతర్జాతీయ సమాజం, మానవతా సంస్థలు సత్వరమే స్పందించి బాధితులను ఆదుకోవాలి. అవసరమైన ఆహారం అందించి.. ఆశ్రయం కల్పించాలి. ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేయాలి' అని పోస్టులో పేర్కొన్నారు. భూకంపం కారణంగా పలువురు మరణించారనే వార్త విని తాను చలించిపోయానని క్రికెటర్ రహ్మనుల్లా గుర్బాజ్ పోస్టు పెట్టారు. బాధితుల కుటు–ంబం కోసం ప్రార్థిస్తున్నట్లు– చెప్పారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. క్షతగాత్రులు సమీపంలోని ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని అంతకుముందు ఓ అధికారి తెలిపారు. 20 నిమిషాల వ్యవధి తర్వాత 4.5 తీవ్రతతో మరో భూకంపం వచ్చినట్లు– పేర్కొన్నారు.

# ప్రమాదంలో భారత ఎన్నికల ప్రక్రియ

**ఎన్నికల సంఘం అత్యున్నతమైన వ్యవస్థ**

**నేను ఏ పార్టీకి చెందిన వ్యక్తిని కాదు**

**గతంలో తన తీర్పులను సమర్థించుకున్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి**



హైదరాబాద్, **సెప్టెంబర్ 1 ఆంధ్ర ప్రగతి** :భారతదేశంలో ఎన్నికల పక్రియ ప్రమాదంలో పడబోతోందని ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. ఎన్నికల సంఘం అత్యున్నతమైన వ్యవస్థ అని ఉద్ఘాటించారు. సోమవారం తాజ్ కృష్ణాలో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలతో జస్టిస్ సుదర్శన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. తాను ఇండియా కూటమి అభ్యర్థిని కాదని.. ప్రతిపక్షాల అభ్యర్థినని సుదర్శన్ రెడ్డి నొక్కిచెప్పారు. తాను ఏ పార్టీ సభ్యత్వం స్వీకరించనని స్పష్టం చేశారు. తనపై ఏవేవో ముద్రలు వేస్తున్నారని... అస్సలు బాధగా లేదని చెప్పుకొచ్చారు. తనపై విమర్శలు చేస్తే ఉప రాష్ట్రపతి ఎన్నికల పోటీ నుంచి వెనక్కు తగ్గనని తెలిపారు. తనను విమర్శిస్తే ఈ ఎన్నికల పోటీ– నుంచి వెనక్కు తగ్గి సైలెంట్ అయిపోతానని కొంతమంది అనుకు న్నారని పేర్కొన్నారు. తనను విమర్శించే వారు తాను ఇచ్చిన తీర్పు ఒక్కసారి చదవాలని సూచించారు. కోర్టు తీర్పుల గురించి మాట్లాడేవారు వాటిని చదివి మాట్లాడాలని కోరారు. అది తన తీర్పు కాదని.. కోర్టు తీర్పు అని ఉద్ఘాటించారు. తన తీర్పును 11 మంది న్యాయమూర్తులు చదివారని... రాజకీయ ముళ్లకిరీటం ఎందుకు నెత్తిన పెట్టుకున్నారని కొందరూ అడుగుతున్నారు. వాళ్లందరికీ రాజ్యాంగాన్ని పట్టుకొని సమాధానం చెబుతున్నాను. ఉప రాష్ట్రపతి పదవి రాజకీయపరమైన పదవి కాదని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఐదుసార్లు రాజ్యాంగంపై నేను ప్రమాణం చేశాను. రాజ్యాంగానికి లోబడి ఉండటమే కాదు, కాపాడటం నా బాధ్యతని, ఆదేశిక సూత్రాలను పాటించే వ్యక్తిని నేను అని అన్నారు. ఈ దేశంలోని ప్రజలు ముందు ఓటర్లు, తర్వాతనే పౌరులు అయ్యారు. ఓటరు లిస్ట్ చిత్తు కాగితం అని కొంతమంది అనుకుంటున్నారు. మాకు ఇష్టం ఉన్న వారి పేరు రాస్తాం, ఇష్టం లేని వాళ్ల పేర్లు రాయమంటే ఎలా అని ప్రశ్నించారు. మెజారిటీ ఉంది చట్టం చేస్తాం అంటే ఎలా..?.రాజ్యాంగం మంచి వాళ్ల చేతుల్లో ఉన్నంత వరకే దానికి రక్షణ అని సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు.ద

# ఓఎమ్మార్ షీట్‌లో తప్పులు చేయొద్దు

**ఏ చిన్న తప్ప చేసినా చదువు వృథా**

**అభ్యర్థులకు ఎపిపిఎస్సీ సెక్రటరీ సూచన**

విజయవాడ, **సెప్టెంబర్ 1 ఆంధ్ర ప్రగతి**
అభ్యర్థులు పరీక్ష హాల్లో ఓఎమ్మార్ షీట్ లో చేసే చిన్న, చిన్న పొరపాట్లే వారి జీవితాలను తారుమారు చేస్తాయనే విషయాన్ని తెలుసుకుని ఓఎమ్మార్ షీట్ ను సక్రమంగా పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి పి. రాజాబాబు తెలిపారు. ఏపీపీఎస్సీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కమిషన్ కార్యదర్శి పి. రాజాబాబు మాట్లాడుతూ అభ్యర్థులు పరీక్ష హాల్లో ఏ చిన్న తప్పు చేసినా వారి శ్రమ వృథా అవుతుందని, లక్షల మంది పరీక్ష రాస్తున్నారనే విషయం గుర్తించుకోవాలన్నారు. ఈ నెల 7 వ తేదీన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ మరియు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులకు పరీక్ష నిర్వహించనున్నామన్నారు. అభ్యర్థులకు ఏబీసీడీ సిరీస్ లలో ఏదో ఒకదాన్ని ఎంపిక చేసిన ప్రశ్నాపత్రం అందిస్తామన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా ఒఎమ్ఆర్ షీట్ ను జాగ్రత్తగా నింపాల్సి ఉందన్నారు. అభ్యర్థులు తప్పులు చేస్తే ఒఎమ్ఆర్ షీట్ ఇన్ వాలిడ్ అవుతుందని, దిద్దినా, కొట్టివేసినా, గోళ్లతో చెరిపివేసినా, వైట్ నర్ పెట్టినా  ట్యాంపరింగ్ అయినట్లు– ఏపీపీఎస్సీ భావిస్తుందన్నారు. ట్యాంపరింగ్ చేసిన ఒఎమ్ఆర్ షీట్లను పరిగణన లోనికి తీసుకోవడం జరగదన్నారు. ఏపీపీఎస్సీ నిర్వహించే ఆయా పరీక్షల్లో అభ్యర్థులు ఏవిధమైన పొరపాట్లు– లేకుండా ఓఎమ్మార్ షీట్ ను పూర్తి చేయాలని, ఎక్కువ మంది ఓఎమ్మార్ షీట్స్ లలో పొరపాట్లు– చేస్తున్నారన్నారు. ఓఎమ్మార్ షీట్స్ పూర్తి చేయటానికి బ్లాక్ లేదా బ్లూ పెన్స్ ను ఉపయోగించి మాత్రమే పూర్తి చేయాలన్నారు. ఫారెస్ట్ ఉద్యోగాల పరీక్ష ల్లో  నెగెటివ్ మార్కులు ఉన్నాయి కాబట్టి అభ్యర్థులు జాగ్రత్తగా ఆలోచించి సమాధానాలు ఆయా వృత్తాల్లో నింపాలన్నారు.  గ్రూప్–1, గ్రూపు–2 పరీక్షలకు సంబంధించిన కోర్టు సమస్య పరిష్కారం కాగానే ఫలితాలు వెల్లడిస్తామన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పరీక్షలు నిర్వహించడం జరిగిందని, క్వాలిఫికేషన్ కు సంబంధించి వివాదం పరిష్కారం కాగానే ఫలితాలు వెల్లడిస్తామన్నారు. కోర్టుల్లో కేసుల పెండింగ్ వల్ల డిప్యూటీ– ఈవో, ఎఫ్ఆర్వో ఫలితాలు ఆలస్యం అవుతున్నాయన్నారు. ఇప్పటి వరకు 1600 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ వివిధ నోటిఫికేషన్లు ఇచ్చిందన్నారు. ఈ నెలాఖరుకు వివిధ పోస్టుల భర్తీకి సంబంధించి  మరో 16 నోటిఫికేషన్లు ఇవ్వాల్సి ఉందన్నారు. పారదర్శకంగా వాల్యుయేషన్ పూర్తి చేసి ఫలితాలు విడుదల చేస్తామన్నారు. కోర్టుల్లో కేసుల ఉండటం వల్ల పరీక్షా ఫలితాలు ప్రకటించటం ఆలస్యం అవుతుందన్నారు. సోషల్ మీడియాలో ఏపీపీఎస్సీ పై తప్పుడు సమాచారాన్ని అందిస్తున్నారని, అది కరెక్ట్ కాదన్నారు. మహిళా రిజర్వేషన్ (హారిజాంటల్) కు సంబంధించి వివాదం వల్ల కొన్ని పోస్టుల ఫలితాలు సిద్ధంగా ఉన్నా ప్రకటించలేకపోతున్నామని కార్యదర్శి రాజబాబు తెలిపారు. కార్యక్రమంలో ఏపీపీఎస్సీ అడిషనల్ సెక్రటరీ ఐఎన్. మూర్తి, జాయింట్ సెక్రటరీ లు కేవీ ప్రసాద్, జీకే ప్రసూన లు పాల్గొన్నారు

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 2 సెప్టెంబర్ 2025


## డివిలియర్స్ టాప్ 5 లిస్ట్‌లో
# విరాట్‌కు నో ప్లేస్

సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్- టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ క్రికెట్‌లో బెస్ట్ ఫ్రెండ్స్. ఈ ఇద్దరూ అనేక సంవత్సరాలు ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీకి కలిసే ఆడారు. వ్యక్తిగతంగానూ ఏబీడీ- విరాట్‌కు మంచి అనుబంధం ఉంది. బహిరంగంగా ఏబీడి ఇప్పటికే అనేకసార్లు విరాట్ ప్రపంచంలో అత్యుత్తమ క్రికెటర్ అని కొనియాడాడు. కానీ తాజాగా తన టాప్ 5 బెస్ట్ క్రికెటర్ల లిస్ట్‌లో మాత్రం విరాట్‌కు స్థానం కల్పించలేదు. తాను చూసిన అత్యుత్తమ క్రికెటర్లలో విరాట్ పేరును ప్రస్తావించకపోవడం గమనార్హం. మరి ఏబీడి చెప్పిన బెస్ట్ క్రికెటర్లు ఎవరంటే ఏబీ డివిలియర్స్ అంతర్జాతీయ క్రికెట్‌లో 14ఏళ్లపాటు ఆడాడు. తన కెరీర్‌లో అనేకమంది లెజెండ్స్‌తో కలిసి ఆడాడు. అయితే ఏబీడి రీసెంట్‌గా ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఇందులో తన టాప్- 5 క్రికెటర్ల గురించి చెప్పాడు. ఈ జాబితాలో సౌతాఫ్రికా దిగ్గజం జాక్వెస్ కలీస్, ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ ఆండ్రూ ఫ్లింటాఫ్, ఆసీస్ స్టార్ షేన్ వార్న్, క్రికెట్ గాడ్ సచిన్ తెందూల్కర్, మహ్మద్ ఆసిఫ్ పేర్లు చెప్పారు.అయితే విరాట్ కోహ్లీ పేరు లేకుండా డివిలియర్స్ తన టాప్- 5 ప్లేయర్ల లిస్ట్ చెప్పేశాడు. ఈ లిస్ట్‌లో విరాట్ కోహ్లీకి అతడు స్థానం కల్పించని విషయాన్ని మర్చిపోయాడు. ఈ విషయాన్ని తర్వాత ఆదిల్ రషీద్ గుర్తు చేయడంతో ఏబీ డివిలియర్స్ సారీ చెప్పాడు'జాక్వెస్ కలీస్, ఆంద్రూ ఫ్లింటాఫ్, మహ్మద్ ఆసిఫ్, షేర్ వార్న్, సచిన్ తెందూల్కర్. ముఖ్యంగా తెందూల్కర్ బ్యాటింగ్ చూడ్డానికి చాలా అద్భుతంగా ఉంటుంది. జాక్వెస్ కలీస్ బెస్ట్ ఆల్‌రౌండర్. మహ్మద్ ఆసీఫ్ మంచి పేసర్. అలాగే షేన్‌వార్న్ బౌలింగ్ ఆడటాన్ని నేను బాగా ఆస్వాదిస్తాను. అతడి బౌలింగ్‌లో నేను ఎప్పుడు కూడా ఇబ్బంది పడలేదు. ఆండ్రూ ఫ్లింటాఫ్ గొప్ప ఆటగాడు. అతడు ఎడ్జ్‌బాస్టన్‌లో కలీస్‌కు వేసిన యార్కర్ గ్రేట్. అది నేను చూసిన బంతుల్లో దీ బెస్ట్" అని డివిలియర్స్ అన్నాడు.ఇటీవల ముగిసిన 2025 వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో డివిలియర్స్, సౌతాఫ్రికా విజేతగా నిలవడంలో కీలకంగా వ్యవహరించాడు. ముఖ్యంగా పాకిస్థాన్‌తో ఫైనల్‌లో ఏకంగా సెంచరీతో రఫ్ఫాడించాడు. కేవలం 60 బంతుల్లోనే 120 పరుగులు చేశాడు. ఈ టోర్నీలోనే డివిలియర్స్ మూడో సెంచరీ కావడం గమనార్హం. ఫైనల్‌లో 196 పరుగుల లక్ష్యాన్ని సౌతాఫ్రికా 16.5 ఓవర్లలో 9 వికెట్లు మిగిలి ఉండగానే ఛేదించింది.ఈ ఈవెంట్‌లో డివిలియర్స్ అత్యధిక పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా ఎంపికయ్యాడు. ఆరు ఇన్నింగ్స్‌ల్లో మూడు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ సాధించాడు.



## 7 గంటల 19 నిమిషాలపాటు జరిగిన
# బాక్సింగ్ మ్యాచ్

### 110 రౌండ్ల పాటు కొనసాగిన అతిపెద్ద ఫైట్



క్రీడా ప్రపంచంలోనే ఎప్పటికీ చెరిగిపోని రికార్డులు కొన్ని ఉంటాయి. అందులో 1893లో న్యూ ఆర్లియన్స్ వేదికగా జరిగిన బాక్సింగ్ మ్యాచ్ మొదటిస్థానంలో ఉంటుంది. న్యూ ఆర్లియన్స్ వేదికగా జరిగిన ఆ పోరు బాక్సింగ్ హిస్టరీలో అతిపెద్ద మ్యాచ్‌గా నిలిచిపోయింది. బాక్సింగ్ రింగ్‌లో రెండు లేదా కష్టం మీద మూడు గంటలు బాక్సర్లు ఫైట్ చేస్తారు. కానీ న్యూ ఆర్లియన్స్ మ్యాచ్ మాత్రం ఏకధాటిగా 110 రౌండ్ల పాటు సాగింది. దాదాపు 7 గంటల 19 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌ను ప్రేక్షకులు చాలా ఉత్కంఠతో అలానే చూడసాగారు. ఈ మ్యాచ్‌లో బాక్సింగ్ రింగ్‌లో తలపడ్డది అమెరికాకు చెందిన ఆండీ బోవెన్, చికాగోకు చెందిన జాక్ బర్క్. బోవెన్ అప్పట్లో వరల్డ్ లైట్‌వెయిట్ ఛాంపియన్. అతని శరీర నిర్మాణం చిన్నదే అయినా, తెగింపు, స్టామినా అతని పెద్ద ఆయుధాలు. మరోవైపు బర్క్ ఫాస్ట్ మువ్‌మెంట్స్‌తో ప్రత్యర్థులను అటకెక్కించే స్టైల్ కలిగిన బాక్సర్. మొదట బోవెన్‌కు వేరొక బాక్సర్‌తో పోటీ ఖరారైంది. కానీ ఆ బాక్సర్ తప్పుకోవడంతో బర్క్ రింగ్‌లోకి దిగాడు.ఈ గేమ్‌లో వీరిద్దరు ప్రత్యర్థులుగా మారారు.1893 ఏప్రిల్ 6న న్యూ ఆర్లియన్స్‌లో ఈ మ్యాచ్ జరిగింది. ప్రారంభంలో ఇరువురూ దూకుడుగా పోరాడారు. కానీ ఒక్కో రౌండ్ గడుస్తుండగా అలసట మొదలైంది. అయినప్పటికీ ఆ జోష్‌లో ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం ఆపలేదు. ఒకొకటిగా రౌండ్స్ పెంచుకుంటూ చివరికి 110 రౌండ్ల వరకు పోరు హోరాహోరీగా సాగింది. అంత సేపు పోరాడిన తర్వాత ఇద్దరికీ నిలబడే శక్తి లేకపోవడంతో, కుర్చీలో కూర్చున్నారు. అదే స్థితిలో మ్యాచ్ ముగిసింది. మొదట నో-కాంటెస్ట్‌గా ప్రకటించగా, తర్వాత ఈ గేమ్ డ్రా గా రికార్డు అయ్యింది. ఈ పోరులో బర్క్ రెండు చేతుల్లో ఎముకలన్నీ విరిగిపోయేంతగా ఆడి గాయపడ్డాడు. ఆరు వారాలపాటు పూర్తిగా బెడ్ రెస్ట్ తీసుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ ఆ తరువాత కూడా తన బాక్సింగ్ కెరీర్‌ను కొనసాగించాడు. మరోవైపు బోవెన్ మాత్రం తన కెరీర్‌ను కొనసాగించిన నాలుగేళ్లకే కొన్ని కారణాల వల్ల ప్రాణాలు కోల్పోయాడు. 1897లో జార్జ్ లావిగ్నేతో పోటీలో ఒక దెబ్బకు పడిపోయిన బోవెన్ మళ్లీ లేచి నిలబడలేక పోయాడు.జాక్ బర్క్ 1869 జనవరి 1లో చికాగోలో జన్మించాడు. మొత్తం 12 పోటీల్లో 5 విజయాలు సాధించాడు. 1913లో 44 ఏళ్ల వయసులో కన్నుమూశాడు. ఆండీ బోవెన్ - 1867 మే 3న జన్మించిన బోవెన్, 1887లో బాక్సింగ్ రంగంలోకి వచ్చాడు. తొలి 14 పోటీల్లో ఓటమి చూడలేదు. 1890లో వరల్డ్ టైటిల్ గెలుచుకున్నాడు. కానీ 1897లో జరిగిన పోటీలో ప్రాణాలు కోల్పోయాడు.ఇప్పటి బాక్సింగ్‌లో 12 రౌండ్లు అంటేనే చాలా కష్టంగా అనిపిస్తుంది. కానీ ఆ కాలంలో 110 రౌండ్ల వరకు పోరాడటం నిజంగా అద్భుతం. ఈ మ్యాచ్ ఇప్పటికీ బాక్సింగ్ చరిత్రలో లాంగెస్ట్ బాక్సింగ్ రికార్డ్‌గా రికార్డు బుక్‌లో నిలిచిపోయింది.



## ఫిట్‌నెస్ టెస్టు పాసైన
# రోహిత్ శర్మ

టీమ్‌ఇండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ, టెస్టు సారథి శుభ్‌మన్ గిల్ ఫిట్‌నెస్ టెస్టు క్లియర్ చేశారు. %దీజజ×% బెంగళూరు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో తాజాగా నిర్వహించిన ప్రీ-సీజన్ ఫిట్‌నెస్ టెస్టులో రోహిత్, గిల్ పాసయ్యారు. ఈ ఇద్దరితోపాటు యశస్వీ జైస్వాల్, మహ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్ కూడా ఫిట్ నెస్ టెస్టులో పాసైనట్లు తెలుస్తోంది. ఈ ఫిట్‌నెస్ టెస్టింగ్‌లో యోయో టెస్టుతోపాటు %ఐశూా% స్కాన్ ఫిట్‌నెస్ కూడా పాసయ్యారు. యోయో ఫిట్‌నెస్ కోసం కాగా, %ఐశూా% స్కాన్ ఎముకల బలాన్ని పరీక్షిస్తుంది. యోయో సమయంలోనే ఈ పరీక్ష కూడా కంప్లీట్ అయ్యింది.దీంతో ఈ ప్లేయర్లకు 2025 ఆసియా కప్ టోర్నమెంట్‌కు లైన్ క్లియర్ అయ్యింది. రోహిత్, శార్దుల్ ఠాకూర్ మినహా, మిగిలిన ఆటగాళ్లు త్వరలోనే ఆసియా కప్ కోసం దుబాయ్‌కు ప్రయాణం కానున్నారు. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 09న ప్రారంభం కానుంది. ఇక రోహిత్ టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన కారణంగా అతడు మరికొద్ది రోజులు సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌లోనే ఉండనున్నాడు. అయితే, జ్వరం కారణంగా శుభ్‌మన్ గిల్ ఇటీవల దులీప్ ట్రోఫీ నుంచి వైదొలిగాడు. జ్వరం కారణంగా టోర్నీ ప్రారంభానికి ముందే దూరమయ్యాడు. దీంతో గిల్‌కు ఫిట్‌నెస్ పరీక్ష క్లియర్ చేయడం కీలకం అయ్యింది. ఈ క్రమంలోనే తాజాగా ఫిట్‌నెస్ నిరూపించుకున్నాడు. ఈ టెస్టు క్లియర్ అవ్వడంతో గిల్ ఆసియా కప్‌లో ఆడనున్నాడు. ఈ టోర్నీలో గిల్ వైస్ కెప్టెన్ హోదాలో బరిలోకి దిగనున్నాడు.ఇక జైస్వాల్, వాషింగ్టన్ సుందర్ ఇద్దరు కూడా ఆసియా కప్ టోర్నీలో స్టాండ్ బై ఆటగాళ్ల జాబితాలో ఉన్నారు. వీళ్లు దుబాయ్‌కు వెళ్లనున్నారు. ఇక దులీప్ ట్రోఫీలో సెంట్రల్ జోన్‌తో సెప్టెంబర్ 4న జరగనున్న సెమీఫైనల్లో ఠాకూర్ వెస్ట్ జోన్‌కు నాయకత్వం వహించనున్నాడ్ను.మరోవైపు రోహిత్ శర్మ ఇప్పటికే టీ20, టెస్టు ఫార్మాట్లకు గుడ్ బై చెప్పడంతో వన్డేల్లోనే ఆడనున్నాడు. ఈ క్రమంలో భారత్ ఆక్టోబర్ లో ఆసీస్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియాతో టీమ్‌ఇండియా మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌లో రోహిత్ శర్మ బరిలోకి దిగే అవకాశం ఉంది.ఆసియా కప్‌లో పాల్గొనే భారత జట్టు : సూర్య కుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబే, అక్షర్ పటేల్, సంజు శాంసన్ (వికెట్ కీపర్), జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రానా, రింకూ సింగ్

# భారత్ ఆసియా కప్ 2025 గెలవడం దాదాపు ఖాయం



ఐసీసీ మేజర్ టోర్నీల్లో ఒకటైన ఆసియా కప్ ఈ సెప్టెంబర్ 9న ప్రారంభం అవుతుంది. మొదటి మ్యాచ్ ఆఫ్ఘనిస్తాన్, హాంకాంగ్ మధ్య జరుగుతుంది. టీమిండియా తొలి మ్యాచ్ సెప్టెంబర్ 10న షెడ్యూల్ చేశారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తమ తొలి మ్యాచ్‌లో పటిష్ట భారత జట్టును ఢీకొట్టనుంది. గ్రూప్ ఎలో భారత జట్టుతో పాటు పాకిస్తాన్, ఒమన్, యుఎఈ ఉన్నాయి. ఈసారి 8 జట్లు ఉండటంతో ఆసియా కప్ లో మ్యాచ్‌ల సంఖ్య పెరిగింది. అయితే పాక్ నుంచి గట్టి పోటీ ఉన్నప్పటికీ భారత్ ఆసియా కప్ 2025 గెలవడం దాదాపు ఖాయమని భావించడానికి 3 కారణాలు ఉన్నాయి. 2024 టీ20 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత గౌతమ్ గంభీర్ టీమిండియా హెడ్ కోచ్ అయ్యాడు. గంభీర్ కోచ్‌గా వన్డేలు, టెస్టులు ఎలాగులున్నా టీ20ల్లో మాత్రం టీమిండియా రఫాండించేస్తుంది. ప్రత్యర్థి ఎవరు అని చూడకుండా వరుస విజయాలు అందుకుంది. ఒక యువ టీ20 జట్టును గంభీర్ తయారు చేస్తున్నాడు. టీ20ల్లో సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. టీ20 ప్రపంచ కప్ తర్వాత, భారత క్రికెట్ జట్టు వరుసగా 5 టీ20 సిరీస్‌లను సాధించింది. 2024లో జింబాబ్వే పర్యటన నుంచి ఇప్పటివరకు భారత్ కేవలం 3 మ్యాచ్‌లలో మాత్రమే ఓడిపోయింది. ఈ రికార్డులే ఏడాది నుంచి పొట్టి ఫార్మాట్లో భారత్‌కు తిరుగులేదని నిరూపిస్తున్నాయి. టీ20 ర్యాంకింగ్‌లో భారత్ ప్రస్తుతం నంబర్-1 స్థానంలో ఉంది. గత ఏడాది టీ20 ప్రపంచ కప్ గెలిచింది. మరోవైపు ఆసియా కప్ డిఫెండింగ్ ఛాంపియన్ భారత్. జట్టులో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఉన్నాడు. టీ20లలో ఆసియా కప్ నంబర్-1 బౌలర్ అతడు. అదే సమయంలో, బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ, తిలక్ వర్మ టీ20 బ్యాటర్య ర్యాంకింగ్స్ లో తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. హార్దిక్ పాండ్యా ప్రపంచ నంబర్ వన్ టీ20 ఆల్ రౌండర్. జట్టులో సగానికి పైగా టీ20 స్పెషలిస్టులు, వరల్డ్ లో టాప్ 5 ర్యాంకుల్లో ఉన్న ఆటగాళ్లు ఉంటే భారత్ ఆసియా కప్ గెలిచే అవకాశాలు చాలా ఎక్కువ.శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్ వంటి టాప్ ఆటగాళ్లను ఎంపిక చేయకపోయినా ప్రపంచంలోని టాప్ ప్లేయింగ్ 11 భారత్ వద్ద ఉంది. శుభ్‌మన్ గిల్ ఏడాది తరువాత జట్టులోకి వచ్చాడు. గిల్, అభిషేక్ శర్మ రైట్ లెఫ్ట్ కాంబినేషన్ ఓపెనింగ్ చేస్తే, ఆ తర్వాత తిలక్ వర్మ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వంటి హిట్టర్స్ ఉన్నారు. హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ లాంటి ఆల్ రౌండర్లు ఉన్నారు. బౌలింగ్‌లో జస్ప్రీత్ బుమ్రా కీలకం కానున్నాడు. అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా వంటి టాలెంటెడ్ ప్లేయర్లు ఉన్నారు. వారితో పాటు స్పిన్ విభాగంలో వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ ఉన్నారు. ఈ ఇద్దరూ ఏ క్షణంలోనైనా మ్యాచ్‌ను మలుపు తిప్పగలరు. ఈ ఆటగాళ్లతో బెస్ట్ ప్లేయింగ్ ఎలెవన్ తయారు చేయవచ్చు. ఆసియా కప్ లాంటి టోర్నీలో భారత్ ఎప్పటికీ టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతుంది.

# లలిత్ మోదీపై హర్భజన్ సింగ్ ఫైర్!



ఐపీఎల్ మాజీ ఛైర్మెన్ లలిత్ మోదీపై భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. 18 ఏళ్ల క్రితం జరిగిన ఘటనను మళ్లీ ఎందుకు గుర్తు చేస్తున్నారని ప్రశ్నించాడు. దీని వెనుక స్వార్థపూరిత ఉద్దేశం ఉండవచ్చని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ అరంగేట్ర సీజన్(2008)లో మాజీ పేసర్ శ్రీశాంత్, హర్భజన్ సింగ్ మధ్య చోటు చేసుకున్న చెంపదెబ్బ ఘటనకు సంబంధించిన వీడియోను లలిత్ మోదీ తాజాగా విడుదల చేశాడు.ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖేల్ క్లార్క్ పాడ్ కాస్ట్‌లో పాల్గొన్న లలిత్ మోదీ.. 18 ఏళ్ల సీక్రెట్‌గా ఉన్న వీడియోను బయటపెట్టాడు. ఐపీఎల్ టోర్నీ భవిష్యత్తు నేపథ్యంలో ఈ వీడియోను బయటకు రాకుండా చేయాలని అప్పట్లో నిర్ణయించారు. కానీ లలిత్ మోదీ తాజాగా వెలుగులోకి తేవడంతో ఈ వీడియో వైరల్‌గా మారింది. శ్రీశాంత్ చెంపపై హర్భజన్ సింగ్ కొట్టడం ఈ వీడియోలో స్పష్టంగా కనిపించింది.తాజాగా ఈ వీడియోపై స్పందించిన హర్భజన్ సింగ్.. మరిచిపోయిన ఘటనను మళ్లీ గుర్తు చేయాల్సిన అవసరం ఏం ఉందని ప్రశ్నించాడు. 'ఈ వీడియో లీకైన విధానం తప్పు. ఇలా చేయాల్సింది కాదు. దీని వెనుక వారి స్వార్థపూరిత ఉద్దేశం ఉంది. 18 ఏళ్ల క్రితం జరిగిన ఆ ఘటనను అంతా మర్చిపోయారు. కానీ మళ్ళీ గుర్తు చేసే ప్రయత్నం చేశారు. ఆ ఘటన గురించి తలుచుకుంటే నాకు బాధగా ఉంటుంది. ఆటగాళ్లు భావోద్వేగాలకు గురవ్వడం సహజం. కొన్నిసార్లు పొరపాట్లు జరుగుతుంటాయి. అయితే ఆ రోజు నేను అలా ప్రవర్తించాల్సింది కాదు. ఇప్పటికీ ఆ ఘటన పట్ల నేను సిగ్గుపడుతున్నాను. నేను ఘోర తప్పిదం చేశాను. మనుషులన్నప్పుడు తప్పులు చేయడం సహజం. అందులో నేను ఒకటి చేశాను. ఇలాంటి పోరపాట్లు మళ్లీ చేయకుండా చూసుకోవాలని ఆ గణేశుడిని కోరుకున్నాను.'అని హర్భజన్ సింగ్ ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు.

## భారత క్రికెట్‌కు రూ. 7 వేల కోట్ల నష్టం!

### ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ బిల్లుతో నష్టాలబాట

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ బిల్లుతో భారత క్రికెట్‌కు భారీ నష్టం వాటిల్లనుంది. దాదాపు రూ. 7 వేల కోట్ల ఆదాయాన్ని కోల్పోనుంది. ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ బిల్లు కారణంగా ఫాంటసీ స్పోర్ట్స్ సంస్థలు, ఆన్‌లైన్ మనీ-బేస్డ్ గేమ్ యాప్స్ పూర్తిగా తమ కార్యకలపాలను నిలిపేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆన్‌లైన్ గేమింగ్ సంస్థల నుంచే భారత క్రికెట్‌కు భారీగా ప్రకటనలు వచ్చాయి. కానీ తాజా బిల్లు కారణంగా ఆ ఆదాయాన్ని పూర్తిగా కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ బిల్లు కారణంగా బ్రాడ్‌కాస్టర్లు, స్ట్రీమింగ్ ఫ్లాట్‌ఫామ్స్ తీవ్రంగా దెబ్బతింటాయని అడ్వర్టైజింగ్ రంగం నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ బిల్లు కారణంగా ఈ రంగమే అతిపెద్ద సవాల్ ఎదుర్కోనుందని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ బిల్లు కారణంగా టీమిండియా జెర్సీ స్పాన్సర్‌గా ఉన్న డ్రీమ్ 11 బీసీసీఐతో ఉన్న రూ. 358 కోట్ల ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. ఐపీఎల్‌కు స్పాన్సర్‌షిప్ చేస్తున్న మై 11 సర్కిల్‌తో కుదిరిన రూ. 625 కోట్ల ఒప్పందం కూడా రద్దయ్యే అవకాశాలు ఉన్నాయి.డ్రీమ్ 11 నిష్క్రమణతో టీమిండియా జెర్సీ స్పాన్సర్ లేకుండా ఆసియా కప్ 2025 ఆడనుంది. కొత్త స్పాన్సర్ కోసం అన్వేషణ ప్రారంభించిన బీసీసీఐ.. 2025-28 కాలానికి రూ. 452 కోట్లు రాబట్టాలనే లక్ష్యంతో ఉంది.




## 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా నుంచి
# సరికొత్త పోస్టర్ విడుదల

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ పుట్టినరోజు (సెప్టెంబరు 2) సందర్భంగా అభిమానులకు అదిరిపోయే ట్రీట్ ఇచ్చారు దర్శకుడు హరీశ్ శంకర్. పవన్ హీరోగా ఆయన దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి ఓ పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ ప్రత్యేక పోస్టర్‌తో పాటు తన అభిమాన హీరోకు సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.పవన్ కల్యాణ్‌పై తనకున్న అభిమానాన్ని చాటుకుంటూ హరీశ్ శంకర్ ఓ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. "పుట్టినరోజు శుభాకాంక్షలు.. నా సోదరుడు, నా స్ఫూర్తి, నా హీరో.. ఒకే ఒక్క పవర్ స్టార్ పవన్ కల్యాణ్" అంటూ ట్వీట్ చేశారు. దీనికి జతగా విడుదల చేసిన కొత్త పోస్టర్‌కు, "ఆయన్ను నేను ఇలా చూడాలనుకుంటున్నాను.. మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నా" అని క్యాప్షన్ జోడించారు. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. 'గబ్బర్ సింగ్' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత పవన్ కల్యాణ్, హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో 'ఉస్తాద్ భగత్ సింగ్'పై అంచనాలు ఆకాశాన్ని అంటాయి. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. తాజా పోస్టర్‌లో పవన్ కల్యాణ్ లుక్ చాలా పవర్‌ఫుల్‌గా ఉండటంతో అభిమానులు పండగ చేసుకుంటున్నారు. పుట్టినరోజున అభిమాన హీరో సినిమా నుంచి వచ్చిన ఈ అప్‌డేట్‌తో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.

# గామా పురస్కారాలు... బెస్ట్ యాక్టర్ గా అల్లు అర్జున్

## దుబాయ్‌లో గామా అవార్డ్స్ 2025 ఘనంగా నిర్వహణ

### "పుష్ప 2" సినిమాకు నాలుగు ప్రధాన విభాగాల్లో అవార్డులు

### ఉత్తమ దర్శకుడుగా సుకుమార్ కు అవార్డు

టాలీవుడ్‌కు ప్రత్యేక గౌరవాన్ని తెచ్చే గామా 2025 వేడుక ఈ సంవత్సరం ఎంతో ఘనంగా జరిగింది. కెయిన్ ఫ్రా ప్రాపర్టీస్ అండ్ వైభవ్ జ్యువెలర్స్ సమర్పణలో దుబాయిలోని షార్జా ఎక్స్‌పో సెంటర్‌లో ఈ 5వ ఎడిషన్ అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన అనేకమంది ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొని సందడి చేశారు.ఈ సంవత్సరం గామా అవార్డ్స్‌లో "పుష్ప 2: ది రూల్" సినిమా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రం ఉత్తమ చిత్రం, ఉత్తమ నటుడు, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ సంగీత దర్శకుడు సహా నాలుగు ప్రధాన అవార్డులను సొంతం చేసుకుంది.

"పుష్ప 2"లో తన అద్భుత నటనకుగాను అల్లు అర్జున్ ఉత్తమ నటుడిగా అవార్డును గెలుచుకున్నారు. దర్శకుడు సుకుమార్ ఉత్తమ దర్శకుడిగా అవార్డును అందుకున్నారు. సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ తన సంగీతంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసినందుకు ఉత్తమ సంగీత దర్శకుడిగా అవార్డును పొందారు.

**గామా అవార్డు గ్రహీతలు:**

గామా ఉత్తమ చిత్రం 2024 పుష్ప 2 ది రూల్ (మైత్రీ మూవీ మేకర్స్, యలమంచిలి రవి, నవీన్ యెర్నేని)
ఉత్తమ నటుడు అల్లు అర్జున్ (పుష్ప 2)
ఉత్తమ నటి మీనాక్షి చౌదరి (లక్కీ భాస్కర్)
ఉత్తమ దర్శకుడు సుకుమార్ (పుష్ప 2)
ఉత్తమ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ (పుష్ప 2)
ఉత్తమ నిర్మాతలు అశ్వినీ దత్, ప్రియాంక దత్, స్వప్న దత్ (కల్కి 2898%ాణ)



**సంగీత విభాగాల్లో గెలుచుకున్న వారు:**

నేపథ్య గాయకుడు (పురుషులు) అనురాగ్ కులకర్ణి (గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి)
నేపథ్య గాయని (మహిళలు) మంగ్లీ (ఫ్యామిలీ స్టార్)
గీత రచయిత రామజోగయ్య శాస్త్రి (దేవర)

**ప్రత్యేక పురస్కారాలు:**

జీవిత సాఫల్య పురస్కారం అశ్వినీ దత్
గ్లోబల్ కమెడియన్ అవార్డు బ్రహ్మానందం
ఫ్యాన్స్ ఫేవరెట్ స్టార్ ఊర్వశీ రౌటెలా
ప్రామిసింగ్ యాక్టర్ సత్యదేవ్ (జీబ్రా)

**రైజింగ్ టాలెంట్ గుర్తింపు:**

ఉత్తమ డెబ్యూ దర్శకుడు యదు వంశీ (కమిటీ కుర్రాళ్ళు)
ఉత్తమ డెబ్యూ నటి (ఫిమేల్) నయన్ సారిక (ఆయ్, క)
ప్రామిసింగ్ యంగ్ యాక్టర్స్ రోషన్, శ్రీదేవి, మానస వారణాశి


ఈ కార్యక్రమానికి ఏ. కోదండరామిరెడ్డి, బి. గోపాల్, కోటి వంటి ప్రముఖులు జ్యూరీ చైర్‌పర్సన్స్‌గా వ్యవహరించడం విశేషం.
గామా అవార్డ్స్ ద్వారా కొత్త టాలెంట్‌కు గుర్తింపు లభించడమే కాకుండా, టాలీవుడ్ స్థాయి అంతర్జాతీయంగా మరింత పెరుగుతోందనడానికి ఈ వేడుక ఒక సూచనగా నిలిచింది.

## మళ్లీ వైరల్ అవుతున్న అదితి రావు వివాదాస్పద వ్యాఖ్యలు



సోషల్ మీడియాలో ఎప్పుడు ఎలాంటి వీడియోలు వైరల్ అవుతాయో ఊహించడం కష్టం. కొన్ని సార్లు సెలబ్రిటీలు చిన్న విషయాన్ని గురించి మాట్లాడినా ఆ వ్యాఖ్యలు వైరల్ అవుతాయి. ఎలాంటి వివాదం లేకున్నా కూడా కొన్ని సార్లు ఆ వ్యాఖ్యలను వివాదాస్పదం చేసే విధంగా వైరల్ అవుతాయి. ఎంతో మంది హీరోలు, హీరోయిన్స్ పొరపాటున అన్న మాటలు వైరల్ అయ్యాయి. కొన్ని సార్లు తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాల్సిన సందర్భం కూడా వస్తుంది. ఎంతో మంది హీరోలు హీరోయిన్స్ సోషల్ మీడియా ద్వారా ఏదో ఒక వ్యాఖ్య కారణంగా వైరల్ కావడం అనేది మనం చూస్తూనే ఉంటాం. అయితే వారు చేసిన వ్యాఖ్యలు నెలలు దాటిన తర్వాత వైరల్ కావడం అనేది చాలా అరుదుగా జరుగుతూ ఉంటుంది. ఇప్పుడు అదితి రావు హైదరి విషయంలో ఇలాగే జరుగుతోంది. మర్డర్ 3 ప్రమోషన్‌లో.. 2013లో వచ్చిన మర్డర్ 3 సినిమా సమయంలో అదితి రావు హైదరి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశం అవుతున్నాయి. దాదాపు పదేళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు ఆ వ్యాఖ్యలు ఎందుకు వెలుగులోకి వచ్చాయి అని ఆమె అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పట్లో సోషల్ మీడియా ఈ స్థాయిలో లేదని చెప్పాలి. అందుకే అప్పుడు అదితి చేసిన వ్యాఖ్యల ఇంపాక్ట్ ఎక్కువ లేదు. కానీ ఇప్పుడు మాత్రం ఆ వ్యాఖ్యలను చాలా మంది సీరియస్‌గా తీసుకుంటున్నారు. కొందరు ఆ వ్యాఖ్యలపై సానుకూలంగా స్పందిస్తూ ఉంటే, కొందరు మాత్రం అదితి యొక్క అహంకారపు వ్యాఖ్యలు అంటూ విమర్శలు చేస్తున్నారు. మొత్తానికి చాలా రకాలుగా అదితి రావు హైదరి వ్యాఖ్యలను ట్రోల్ చేసిన వారు ఉన్నారు.

## అనుష్క ఒక్క పోస్ట్.. అటెన్షన్ వచ్చేసింది..!



ఘాటి సినిమా పూర్తి చేసిన అనుష్క ఆ సినిమా ప్రమోషన్స్ లో పాల్గొనట్లేదన్న డిజప్పాయింట్ ఫ్యాన్స్ లో ఉంది. అనుష్క బయటకు రాకపోవడానికి ఒకటి కాదు చాలా రీజన్స్ ఉన్నాయని తెలుస్తుంది. ముఖ్యంగా సినిమా ప్రమోషన్స్ కోసం వస్తే అసలేమాత్రం సంబంధం లేని విషయాల గురించి ఆమెను ఇబ్బంది పెడుతున్నారు. అంతేకాదు సినిమాల గ్యాప్ కి రీజన్, ఆమె లుక్స్ పై కామెంట్ ఇలా ప్రతి ఒక్కటి అనుష్క కు చాలా డిస్ కంఫర్ట్ ఫీలింగ్ తెప్పిస్తాయని తెలుస్తుంది. అందుకే అనుష్క సినిమా కోసం ఎంత కష్టమైన పడతా ఎన్ని రోజులైనా షూటింగ్ చేస్తా కానీ ప్రమోషన్స్ మాత్రం నా వల్ల కాదనేస్తుంది. ప్రమోషన్స్ కోసం అనుష్క రాలేదని.. క్రిష్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఘాటి సినిమా సెప్టెంబర్ 5న రిలీజ్ అవుతుంది. ఈ సినిమా ప్రమోషన్స్ కోసం అనుష్క రాలేదని అందరు అనుకుంటున్న ఇలాంటి టైం లో అనుష్క తన సోషల్ మీడియా ద్వారా ఒక స్పెషల్ వీడియో పోస్ట్ చేసింది. ఏ.ఐ తో చేసిన ఒక వీడియో అనుష్క దాకా వెళ్లింది. ఘాటి వస్తుంది అందరు అలర్ట్ అవ్వండంటూ అనుష్క ఫ్యాన్స్ దాన్ని రూపొందించారు. ఐతే దాన్ని అనుష్క తనని మళ్లీ నవ్వేలా చేస్తున్నారంటూ సోషల్ మీడియాలో ఆ వీడియో పోస్ట్ చేసింది. ఈ వారం ఓటీటీలో సందడి చేయబోయే సినిమాలు, సిరీస్లు! సో ఘాటి కోసం అనుష్క అలా ఒక పోస్ట్ పెట్టింది. ఐతే అనుష్క ఘాటి ప్రమోషన్స్ లో భాగంగా రానాతో ఒక ఆడియో చాట్ చేసింది. రానాతో సినిమాకు సంబంధించిన విషయాలు పంచుకుంది. ఐతే వీడియో రూపంలో కాదు అది కేవలం ఆడియో ద్వారానే. ప్రస్తుతం అది కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

## రామ్ గోపాల్ వర్మ ఒక సైతాన్: జగపతిబాబు

తెలుగు సినీ పరిశ్రమలోని ఇద్దరు సంచలన దర్శకులు రామ్ గోపాల్ వర్మ, సందీప్ రెడ్డి వంగా ఒకే వేదికపై సందడి చేశారు. విలక్షణ నటుడు జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' టాక్ షోకు వీరిద్దరూ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన ప్రోమో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఒకరిని 'డెవిల్', మరొకరిని 'యానిమల్' అంటూ జగపతి బాబు చేసిన వ్యాఖ్యలు ఈ షోపై అంచనాలను పెంచుతున్నాయి.షోలోకి రామ్ గోపాల్ వర్మను ఆహ్వానిస్తూ, "అందరికీ ఆయన ఆర్జీవీ అయితే, నాకు మాత్రం సైతాన్" అంటూ జగపతి బాబు పరిచయం చేయడం అందరినీ ఆకట్టుకుంది. దీనికి వర్మ నవ్వుతూ స్పందించారు. "ప్రేక్షకుల కోసం ఎప్పుడు సినిమా తీస్తారు?" అని జగపతి బాబు ప్రశ్నించగా, "నా జీవితంలో నేను నేర్చుకున్నది ఒక్కటే.. ఏం చెప్పినా ఎవరూ వినరు" అంటూ ఆర్జీవీ తనదైన శైలిలో సమాధానమిచ్చారు.
ఆ తర్వాత షోలోకి సందీప్ రెడ్డి వంగాను ఆహ్వానించిన జగపతి బాబు, ఆయనకు బహుమతిగా ఒక వోడ్కా బాటిల్‌ను అందించారు. ఇది చూసిన ఆర్జీవీ, "నాకెందుకు ఇవ్వలేదు? సందీప్ పెద్ద డైరెక్టర్... నేను కాదు అని ఇవ్వలేదా?" అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. దీనిపై జగపతి బాబు స్పందిస్తూ, "మీ ఇద్దరినీ చూస్తుంటే ఒక డెవిల్, ఒక యానిమల్‌ను ఒకే ఫ్రేమ్‌లో చూస్తున్నట్లు ఉంది" అని అనడంతో నవ్వులు పూశాయి.సంభాషణ మధ్యలో, "మనం ఇద్దరం క్లాస్‌మేట్స్ అయితే ఎలా ఉంటుంది?" అని సందీప్ రెడ్డి అడగ్గా, "అలా అయితే మనలో ఎవరో ఒకరు అమ్మాయిగా పుట్టాలి" అని ఆర్జీవీ వెంటనే కౌంటర్ ఇచ్చారు. ఇలా ఆద్యంతం ఫన్నీగా, ఆసక్తికరంగా సాగిన ఈ ప్రోమో, పూర్తి ఎపిసోడ్‌పై ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచింది. త్వరలోనే ఈ పూర్తి ఎపిసోడ్ ప్రసారం కానుంది.

